జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 4 సంచిక 173 | హైదరాబాద్, ఏప్రిల్ 11 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


# బహుజన తత్వవేత్త ఫూలే:కేసీఆర్



హైదరాబాద్,ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి: కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు, మహాత్మా జ్యోతిరావు ఫూలే 195 వ జయంతి ( 11 ఏప్రిల్) ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నివాళులు అర్పించారు. దేశానికి ఫూలే అందించిన సేవలను ఈ సందర్భంగా సీఎం స్మరించుకున్నారు.వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతికోసం, మహాత్మాఫూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని సీఎం తెలిపారు. కుల,లింగ వివక్షకు తావు లేకుండా, విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే మహాత్మా ఫూలే ఆలోచన విధానాన్నే స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్నదని సీఎం కేసీఆర్ తెలిపారు. కుల వృత్తులకు సామాజిక గౌరవం ఆర్థిక గౌరవాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆరున్నర ఏండ్ల తెలంగాణ స్వయం పాలనా పక్రియ, ఫూలే వంటి మహనీయుల స్ఫూర్తితోనే కొనసాగుతున్నదని సీఎం అన్నారు.ఏటా దాదాపు రూ. 45 వేల కోట్లతో తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు వెనకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా వర్గాల సమున్నతికోసం ఉపయోగపడుతున్నాయని సీఎం అన్నారు. అభివృద్ధి సంక్షేమ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు లభిస్తున్నవని.. విద్యా రంగంలో తెలంగాణ ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదన్నారు. మహాత్మాఫూలే విదేశీ విద్యానిధి.. పేరుతో విదేశీ విద్యను ప్రభుత్వ ఖర్చుతో బడుగు బలహీన వర్గాలకు అందచేస్తున్న దని సీఎం తెలిపారు.గురుకుల విద్యా వ్యవస్థల్లో సాధిస్తున్న ఫలితాలు, జ్యోతిబాఫూలే అందించిన స్ఫూర్తి ఫలాలేనని సీఎం అన్నారు. బాల్య వివాహాలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు, సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. మహిళలకు విద్య, వైద్యం, రక్షణ

(మిగతా 2లో...)




## మహారాష్ట్రలో లాక్‌డౌన్?

ముంబై, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:మహారాష్ట్రలో కరోనా సెకండ్ వేవ్ వేగంగా వ్యాపిస్తోంది. ముంబైతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో సీఎం ఉద్ధవ్ ఠాక్రే మహమ్మారిపై చర్చించేందుకు శనివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మహావికాస్ అఘాడి కూటమితో పాటు బీజేపీ, ఎంఎన్ఎస్, ఎస్పీ నాయకులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా వైరస్ కట్టడికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే పెద్ద సంఖ్యలో వలస కార్మికులు లాక్‌డౌన్ భయంతో సొంత రాష్ట్రాల బాటపట్టారు.

కరోనా కేసుల పెరుగుదలతో ఇటీవల ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. వీటిని ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ వ్యతిరేకించారు. ఇవాళ జరిగే సమావేశంలో పరిస్థితిని వివరించి, మద్దతును కూడగట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శుక్రవారం రాత్రి 8 నుంచి సోమవారం ఉదయం వరకు కఠినమైన వారాంతపు లాక్‌డౌన్ అమలులో ఉంది. ఐదుగురి కంటే ఎక్కువ గుమిగూడకుండా సెక్షన్ 144 విధించారు. వైరస్‌ను కట్టడించేందుకు రాష్ట్రంలో మూడు వారాల పాటు లాక్‌డౌన్ అవసరమని మహారాష్ట్ర మంత్రి విజయ్ వాడేటివార్ ఇటీవల పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఎం అధ్యక్షతన సమావేశం జరుగుతోంది.ఇదిలా ఉండగా.. వారాంతపు లాక్‌డౌన్‌ను సోమవారం నుంచి పొడగించాలని ప్రభుత్వం పరిశీలిస్తోందని రాష్ట్ర అధికారులు తెలిపారు. శుక్రవారం మహారాష్ట్రల్లో 58,993 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదగా.. 301 మంది మృత్యువాతపడ్డారు. మొత్తం కేసుల సంఖ్య 32,88,540కు చేరగా.. మృతుల సంఖ్య 57,329కు పెరిగింది. గత కొద్ది రోజులు మహారాష్ట్రలో 55వేలకుపైగా పాజిటివ్ కేసులు నమోదవుతూ వస్తున్నాయి. ఈ నెల 7న రికార్డు స్థాయిలో 59,907 కేసులు నమోదయ్యాయి.

## రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన బాల్కసుమన్



నల్లగొండ,ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డిపై ప్రభుత్వ విప్, టీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ నిప్పులు చెరిగారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రంలో బాల్క సుమన్ మీడియా సమావేశం నిర్వహించారు. నిన్న ఎంపీ రేవంత్ రెడ్డి పెద్దవూర మండలంలో ప్రచారం సందర్భంగా టీఆర్ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై బాల్క సుమన్ స్పందించారు. ఆంధ్రా పాలకుల చెంచాలుగా పని చేసిన రేవంత్‌కు నేడు టీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. 2018లో కొడంగల్‌లో చిత్తుచిత్తుగా ఓడిపోయావ్.. అయినా సిగ్గు రాలేదు. కొండగల్ లో తంగే మల్కాజ్‌గిరిలో పడ్డావు.. అక్కడ తంతే ఎక్కడ పడుతావో చూసుకోవాలన్నారు. పెయింటర్‌గా పని చేసిన నువ్వు నేడు ఇన్ని కోట్లు ఎలా సంపాదించావు అని రేవంత్‌ను బాల్క సుమన్ ప్రశ్నించారు. శునకానందంలో పెద్దోళ్ల గురించి మాట్లాడుతున్నావ్.. మళ్లీ జైల్లో చిప్పకూడు తినడం గ్యారంటీ అని అన్నారు.కేసీఆర్ పదవులను ఎడమకాలు చెప్పు లెక్క వదిలిపెట్టిండు అని సుమన్ తెలిపారు. తమ నాయకుడు కేసీఆర్ తెలంగాణ కోసం పోరాడి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు అని పేర్కొన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడికి పోయావ్ సన్యాసి రేవంత్ అని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఉద్యమం నడుపుతున్నప్పుడు నువ్వు చంద్రబాబు దగ్గర చెప్పులు మోస్తూ ఉన్నావ్. చంద్రబాబు సంక నాకుతున్నావ్ అని ఎమ్మెల్యే సుమన్ మండిపడ్డారు.

నీ చెడ్డిలో తొండలు వదులుతారు మైకులు దొరక్కగానే కుక్కలాగా మొత్తుకోవడం సరికాదన్నారు. బాల్క సుమన్ ఒక్క పిలుపు ఇస్తే తన అభిమానులు, కార్యకర్తలు, విద్యార్థులు వచ్చి నీ చెడ్డిలో తొండలు వదులుతారు అని చెప్పారు. రేవంత్‌కు కేసీఆర్ పేరు కాదు.. బాల్క సుమన్ పేరు కూడా పలికే అర్హత లేదన్నారు. తాను ఉద్యమం చేస్తూ జైలుకు వెళ్తే.. రేవంత్ హైదరాబాద్‌లో కబ్జాలు చేస్తూ బతికాడు అని పేర్కొన్నారు. నల్లగొండ ఫ్లోరైడ్ సమస్యను రేవంత్ ఏనాడైనా పట్టించుకున్నాడా? అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందించి ఫ్లోరైడ్ రక్కసి నుంచి విముక్తి కల్పించారు అని గుర్తు చేశారు.


## అప్పుడు షర్మిల ఎక్కడున్నారు?: వీహెచ్

హైదరాబాద్: ఉద్యమంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు షర్మిల ఎక్కడున్నారు? అని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రశ్నించారు. తెలంగాణలో ప్రశ్నించడానికి తామున్నామన్నారు. విజయమ్మ అక్కడ కొడుకు..ఇక్కడ బిడ్డ ఉండాలంటున్నారని పేర్కొన్నారు. విజయమ్మ రాయలసీమ రాజ్యం రావాలనుకుంటున్నారా? అని ఆయన ప్రశ్నించారు. రాజశేఖర్ రెడ్డి, జగన్ కూడా కాంగ్రెస్ తయారు చేసిన నేతలేనని గుర్తుచేశారు. తండ్రి, అన్న గురించి షర్మిల ఎందుకు మాట్లాడదన్నారు. కాంగ్రెస్ నేతలకు షర్మిల ఎందుకు ఫోన్లు చేస్తున్నారుని ప్రశ్నించారు. షర్మిల పార్టీ వంద శాతం సక్సెస్ కాదన్నారు.




## కేంద్రం అసమర్థ విధానాలతోనే కొవిడ్ సెకండ్ వేవ్:రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:మోదీ సర్కార్ అసమర్థ విధానాలతోనే కొవిడ్-19 సెకండ్ వేవ్‌కు దారితీసిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. విలువైన సూచనలను అహంకార ధోరణితో కూడిన కేంద్ర సర్కార్ చెవికెక్కించుకవడం లేదని మండిపడ్డారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను ముమ్మరం చేయడంతో పాటు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు వలస కూలీల చేతుల్లో నగదు ఉంచాలని రాహుల్ ట్వీట్ చేశారు.కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతోనే దేశవ్యాప్తంగా కరోనా సెకండ్ వేవ్ విరుచుకుపడిందని వలస కూలీలు మరోసారి వలసల బాటపట్టే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాక్సినేషన్‌ను వేగవంతం చేయడంతో పాటు వలస కూలీలకు నగదు సాయం చేయాల్సిన అవసరం ఉందని కేంద్రాన్ని కోరారు. ఇక కరోనా కేసుల పెరుగుదలతో ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లో లాక్‌డౌన్ విధించవచ్చనే వార్తలతో వలస కూలీలు తిరిగి స్వరాష్ట్రాలకు తరలివెళుతున్నారు.









## డీసీసీ బ్యాంకులు మరింత అభివృద్ధి సాధించాలి:ఎర్రబెల్లి

హైదరాబాద్: తెలంగాణలో సహకార కేంద్ర బ్యాంకులు మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్ అన్నారు. వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబి) 1917 స్థాపించారని, అప్పటి నుంచి 104 సంవత్సరాలుగా వరంగల్ జిల్లా రైతాంగానికి సేవలు అందిస్తుండడం ప్రశంసనీయమని అన్నారు. శనివారం హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాథమిక రైతుసహకార సంఘాల ఛైర్మన్ల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వరంగల్ జిల్లా సహకార బ్యాంకు పనితీరు అన్ని రంగాల్లో బాగా మెరుగుపడిందన్నారు. కొత్తశాఖల ఏర్పాటు, డిపాజిట్ల సేకరణ, రుణాల పంపిణీ వంటి అనేక కార్యక్రమాల ద్వారా బ్యాంకు బహుళార్థసాధకంగా తీర్చిదిద్దారని, మంచి లాభాల బాటలో పడిందన్నారు. (మిగతా 2లో...)






## కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న కలెక్టర్ దంపతులు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం జిల్లా కలెక్టర్ దంపతులు భారతి హొళికేరి – శంకర్ రెడ్డి కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 45 సంవత్సరాలు వయసు కలిగిన వారందరూ కొవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని, మొదటి డోసు తీసుకున్న 28 రోజుల తర్వాత రెండో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొవిడ్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న ఈ తరుణంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నీరజ, వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ ఫయాజ్ ఖాన్, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ అరవింద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంట రాజయ్య, వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రేండ్లీ పోలీసింగ్ పై పలు రాష్ట్రాల డిజిపిలు, ముఖ్యమంత్రులు ప్రశంసలు

**సైబరాబాద్ సిపి విసి సజ్జనార్**



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : ఫ్రేండ్లీ పోలీసింగ్ పై పలు రాష్ట్రాల డిజిపిలు, ముఖ్యమంత్రులు తెలంగాణ పోలీసులను, సేవలను ప్రశంసించారని సైబరాబాద్ సిపి విసి సజ్జనార్ అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఊరగుట్టపై ఉన్న 2 ఎకరాల స్థలంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సీఎస్ఆర్) నిధుల కింద అరబిందో ఫార్మా స్యూటికల్స్ సంస్థ సహకారంతో రూ.3.13 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న బాచుపల్లి పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి ఆయనతో పాటు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజు, అరబిందో ఫార్మా వైస్ చైర్మన్ నిత్యానందరెడ్డి, మేయర్ కొలను నీలా గోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజులు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలీస్ శాఖకు అధునాతన వాహనాలు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మారుతున్న కాలనీకి అనుగుణంగా సాంకేతికత వినియోగిస్తూ పోలీసులు ముందుకు వెళ్తున్నారన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భవిష్యత్తులో అన్ని సౌకర్యాలతో కూడిన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి అరబిందో ఫార్మా స్యూటికల్స్ సంస్థ సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు, కూకట్‌పల్లి ఎసిపి సురేందర్‌రావు, నిజాంపేట డిప్యూటి మేయర్ ధన్‌రాజుయాదవ్, సీఐ నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీల్లో నీటి లొల్లి..

హైదరాబాద్, ఏప్రిల్ 10, (ప్రజాపాలన ప్రతినిధి) : సమ్మర్ లో బస్తీల్లో తాగునీటి సమస్య మొదలైంది. మరో వైపు కాలనీల్లో వాటర్ లీకేజీల అవుతుండగా ఇబ్బందులు వస్తున్నాయి. బస్తీవాసులు బిందెలు, బకెట్లు పట్టుకొని గంటల తరబడి నల్లాల వద్ద ఎదురు చూస్తూ నీటికోసం చివరకు కొట్టుకునే పరిస్థితి నెలకొంది. ఒక్కో కుటుంబానికి రెండు బిందెల నీళ్లు మాత్రమే దొరుకున్నాయి. రెండు రోజులకు ఓ సారి వచ్చే నీటి కోసం బస్తీ వాసుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎల్బీనగర్‌సెగ్మెంట్ లోని నాగోల్ సాయినగర్ బస్తీలో వారం రోజులుగా రెండు రోజులకు ఓ సారి గొడవే అవుతుంది. బస్తీలో 600 కుటుంబాలు ఉండగా, 40 కుటుంబాలకు ఒక నల్లా ఉంది. రెండు రోజులకు ఓసారి గంట పాటే నీరు వస్తుంది. దీంతో అవి ఎవరికి సరిపోక కొట్టుకుంటున్నారు. సర్కార్, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేడు సమ్మర్లో నీళ్ల కోసం కొట్టుకుంటున్నామని, ఎవరూ పట్టించుకోవడం లేదని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు లీకేజీల కారణంగా నీరంతా వృథాగా పోతుంది. చిన్న లీకేజీనే అని స్థానిక వాటర్బోర్డు అధికారులు లైట్ తీసుకుంటుండగా నీరంతా రోడ్లపై పారుతోంది. వరద రోడ్డుపై బ్లాక్ అవుతుండగా కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పైపుల లీకేజీలను అధికారులు పట్టించుకోవడం లేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎల్బీనగర్ సిరీస్ రోడ్డులో రెండు చోట్ల రెగ్యులర్ గా లీకేజీలు అవుతున్నాయి. నీరంతా స్థానికంగా ఉన్న వాస్తు కాలనీ, సిరినగర్ కాలనీల్లోకి చేరడంతో రోడ్లు వరదనీటితో వర్షాకాలాన్ని తలపిస్తున్నాయి. లీక్ అవుతున్న ఏరియాల్లో ఓ గుంత ఏర్పడుతుండగా స్థానికులు కర్రలను డేంజర్ గుర్తులుగా పెడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే లీకేజీలు అవుతున్నాయని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. లీకేజ్ లు తమ దృష్టికి వస్తే రిపేర్ చేస్తున్నామని, రోడ్ కట్టింగ్ లాంటివి ఉంటే ఆలస్యమవుతుందని సాహెబ్నగర్ వాటర్బోర్డు జీఎం సుబ్బారాయుడు చెబుతున్నారు. సమ్మర్ లో నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## కరోనా సూచనలు పాటించకుంటె కఠిన చర్యలు:ఏసిపిరహమాన్

బెల్లంపల్లి మార్చి 10 ప్రజాపాలన ప్రతినిధి :రోజు రోజుకు ఉధృత మవుతున్న కరోనా వైరస్ బారిన పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యశాఖవారు సూచించిన సూచనలను కఠినంగా పాటిస్తూ అ త్యవసరమైతే తప్పా బయట తిరోగొద్దని బయటకు వస్తే మాస్క్ తప్పనిసరిగా ధరించాలని బెల్లంపల్లి ఏ సి పి, ఎస్ కె రహమాన్ శనివారం నాడు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పౌరులకు విజ్ఞప్తిచేశారు. మాస్క్ లేకుండా వచ్చిన వినియోగదారులకు కిరాణాషాప్ హొటల్,మటన్, చికెన్,కూరగాయల,షాప్ యజమానులు వస్తువులు ఇవ్వకుండా వాపస్ పంపించాలని, ఆర్ టి సి బసుల్లో ఆటోల్లో ఇతరత్ర వాహనాలో ప్రయాణించే డ్రైవర్లు తప్పక మాస్క్ ధరించి ప్రయాణికులకు మాస్క్ ఉంటేనే వాహనాల్లో ప్రయాణించే అవకాశం కల్పించాలని,కూరగాయల దుకాణాలు, షాపింగ్ మాల్స్, మరియు బహిరంగ ప్రదేశాల్లో గుంపులు గుంపులుగా ఉండకూడదని, మాస్క్ ధరించి ఎప్పటికప్పుడు శానిటాయిజర్ చేసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు, కరోనా కట్టడికి ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించి ఆయా గ్రామాల్లోకి వెళ్లినప్పుడు కరోనా పై కూడా అ వగాహన కల్పించాలని ఆయన కోరారు. ఇక పై బెల్లంపల్లి డివిజన్ పరిధిలో సభలు సమావేశాలు ర్యాలీలు,ధర్నాలు మాస్క్ లు లేకుండ నిర్వహించి నట్లైతే కోవిడ్ 19 నిబంధనలు పాటించని వారిగా గుర్తించి 188 ఐ పి సి 51(బి) డిజార్డర్ మేనేజ్ మెంట్ ఆక్టు ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు, ఆలాగే ప్రభుత్వం తెలిపిన ప్రకారం 45 సంవత్సరాలు దాటిన వారికి తప్పనిసరిగా టీకా వెయిన్చుకునేలా ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు చాటింపులు, దండోరాలు వేఇంచి అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.



## బెల్లంపల్లి డివిజన్‌కి ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను నిమించండి

బెల్లంపల్లి మార్చి 10 ప్రజాపాలన ప్రతినిధి : బొగ్గు గనుల ప్రాంతమైన బెల్లంపల్లి లో ఎన్నో ఏళ్లుగా జిల్లా కోసం పోరాటాలు చేస్తే చివరకు రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం సంతోషంగా వుందని కానీ ఆకార్యాలయాల్లో స్తాయికి తగ్గ అధి కారులు లేకపోవటం ఇబ్బందిగా ఉందని వెంటనే ఆ కార్యాలయాల్లో ఆ ఐ ఏ ఎస్,ఐ పి ఎస్ అ ధికారులను నియమించాలని బెల్లంపల్లి మర్చేంట్స్ అసోసియేషన్ ప్రతినిధి, అ ఖిలపక్షము నాయకుడు కొలిపాక శ్రీనివాస్ గురువారం నాడు ముఖ్యమంత్రి కి పంపిన విజ్ఞాపన పత్రంలో విజ్ఞప్తిచేశారు.బెల్లంపల్లి లో 1987 లొనే ఐ పి ఎస్ అ ధికారులు ఏ ఎస్ పి అడిషనల్ ఎస్ పి లు వుండేవారని, రెవెన్యూ డివిజన్ ఐనాకా సబ్ కలెక్టర్ గా రాహుల్ రాజను నియమించారు ప్రజా వాని ద్వారా సమస్యలు పరిష్కరించారని, తను బదిలీ ఐన తరువాత ఆర్ డి ఓ స్తాయి అధికారులను నిమించటం తో పని ఒత్తిడిలతో నత్తనడకన పనులు సాగుతున్నాయని,అందుకే బెల్లంపల్లి కి ఐ ఏ ఎస్, ఐ పి ఎస్ అ ధికారులను నియమించాలని తెలిపారు ,అన్నీ కార్యాలయాలు ఒకే దగ్గర వుండేవిదంగా ప్రస్తుతం కొనసాగుతున్న ఎం ఆర్ ఓ కార్యాలయం ప్రాంగణంలోనే ఎం ఆర్ ఓ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయాలను నిర్మించినట్లయితే మునిసిపల్ కార్యాలయం, ఎం ల్ ఏ క్యాంప్ కార్యాలయం, అన్నీ ఒకే దగ్గర ఉండి వివిధ మండలాల నుండి వచ్చే వారికి ఉపయోగకరంగా ఉంటుందనిఆయన



తెలిపారు. అలాగే స్తానిక తెరాస కౌన్సిలర్ పత్తిపాక రాజ్ కుమార్ సర్వే నంబర్ 170 ప్రభుత్వ భూమి లో మా తాతల సమాదుల భూముల్ని కబ్జాచేసి తొలగించి వ్యాపార సముదాయాల్ని నిర్మించగా ఎన్ని పిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో మీకు విజ్ఞప్తి చేస్తున్నానని వీటన్నింటి పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి ని కోరారు.

## చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండ స్వచ్ఛ్ ఆటోలలోనే వేయాలి

**ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజులు**



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండ స్వచ్ఛ్ ఆటోలలోనే వేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజులు అన్నారు. తడి,పోడి చెత్త సేకరణకు జీహెచ్ఎంసీ ద్వారా మంజూరైన 11 స్వచ్ఛ్ ఆటోలను శనివారం కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ళ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నూతనంగా ప్రారంభించిన స్వచ్ఛ్ ఆటోల్లో ప్రతి రోజూ ఒక్కో స్వచ్ఛ్ ఆటో 600 ఇండ్ల నుంచి చెత్త సేకరిస్తుందన్నారు. ప్రతి స్వచ్ఛ్ ఆటోలో తడి, పోడి చెత్తకు వేర్వేరు పార్టిషన్ ఉండడంతో పాటు ప్రమాదకర వ్యర్థాలకు సపరేట్ బాక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకుని ఖాళీ స్థలాల్లో చెత్తను వేయకుండా బాధ్యతగా స్వచ్ఛ్ ఆటోలకు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిలు రవీందర్‌కుమార్, మంగతాయారు, కార్పొరేటర్లు కొలుకుల జగన్, బి.విజయ్‌శేఖర్‌గౌడ్, రషీదాబేగం, మంత్రి సత్యనారాయణ, చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్‌రఫీ, నాయకులు సురేష్‌రెడ్డి, ఎఎంఓహెచ్‌లు ప్రశాంతి, భానుచందర్, ఎస్ఎస్ పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలా అండగా ఉంటాం

**ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజులు**




కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : కార్మికులకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలా అండగా ఉంటామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజులు అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఫేజ్ 5లో ఆంధ్ర పాలిమర్స్ ప్రైవేటు లిమిటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన టిఆర్ఎస్‌కెవి జెండాను వారు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉంటూ సమస్యలు తమ దృష్టికి తీసుకవస్తే యజమాన్యాలతో చర్చించి పరిష్కారంలో ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, సీనియర్ నాయకులు సురేష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రంగారావు, నాయకులు శ్రీనివాస్, రాజు, యూనియన్ జనరల్ సెక్రటరీ డి.రసూల్, జాయింట్ సెక్రటరీ రవికిరణ్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.జోగారావు, కోశాధికారి శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ బ్యాంకులు మరింత అభివృద్ధి సాధించాలి:ఎర్రబెల్లి

(మొదటి పేజీ తరువాయి)

గోల్డ్‌లోన్‌లు, విద్యా రుణాలు, మార్టిగేజ్ రుణాలు, వ్యక్తిగత, సామూహిక , చిరు వ్యాపారుల, వాహన, పనిముట్ల శీతల గిడ్డంగులు ఇలా అనేక రకాల రుణాలతో పాటురైతు శిక్షణను చేపట్టిందన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు, అప్పట్లో ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైన బ్యాంక్‌ను తెలంగాణ వచ్చాక అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్, ప్రభుత్వ సహకారంతో పనిచేస్తున్నపాలక వర్గాన్ని ఈసందర్భంగా మంత్రి అభినందించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలురెడ్యానాయక్, తాటికొండ రాజయ్య, ఆరూరి రమేశ్, ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డి, సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ రవీందర్‌రావు, డిప్యూటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన తత్వవేత్త ఫూలే:కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి సదుపాయాలను ప్రభుత్వం మెరుగు పరిచిందన్నారు. హైదరాబాద్ లో విలువైన స్థలాలను కేటాయించి తెలంగాణలోని బీసీలు,ఎంబీసీల ఆత్మగౌరవం ఇనుమడించేలా ఆత్మగౌరవ భవనాల నిర్మాణం చేపట్టిందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోగతికి దోహదపడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణ, దేశానికే ఆదర్శంగా నిలవడం వెనక మహాత్మా ఫూలే వంటి దార్శనికుల స్ఫూర్తి ఇమిడివున్నదని సీఎం తెలిపారు.

## భద్రాద్రిలో ఎయిర్ పోర్టు ఆశలు

ఖమ్మం, ఏప్రిల్ 10, :భద్రాద్రి జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు అడ్డంకులు తొలగుతున్నాయా? జిల్లావాసుల ఆశలు చిగురించేనా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కల నెరవేరే సమయం ఆసన్నమైంది. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో సర్వే చేసిన ఎయిర్‌పోర్టు అథారిటీ (ఏఏఐ) అధికారులు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడు చెలక గ్రామం వద్ద 1,600 ఎకరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించినా.. ఆ ప్రాంతం అభయారణ్యం పరిధిలోకి రావడంతో భూ సేకరణకు అడ్డంకులు ఏర్పడ్డాయి. తాజాగా పాల్వంచ మున్సిపాలిటీ గుడిపాడు, బంగారుజాల ప్రాంతాల్లోని 990 సర్వే నంబర్‌లో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని ఇటీవల కలెక్టర్ ఎంవీ రెడ్డి తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఏఏఐ అధికారులతో చర్చించారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో కాలుష్యపరంగా అవరోధాలుంటాయా అనే అంశాన్ని పరిశీలించారు.విమానాశ్రయ స్థల పరిశీలన కోసం ఏఏఐ అధికారుల బృందం కొత్తగూడెం జిల్లాలో శనివారం నుంచి మూడు రోజులు పర్యటించనున్నారు. ఈ బృందానికి ఆర్అండ్‌బీ ఈఈ బీమ్లా సహకారం అందిస్తున్నారు. ఇప్పటికే జిల్లాకు చేరుకున్న బృందం స్థల పరిశీలన, వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చిస్తోంది. ఆదివారం పాల్వంచలోని గుడిపాడు ప్రాంతాన్ని సందర్శించనున్నారు. అనంతరం పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నారు. ఈ ప్రాంతం అనువుగా ఉంటే ఇక్కడే విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశాలున్నట్లు తెలిసింది.జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి అనుమతి రావడంతో సంబంధిత అధికారులు విమానాశ్రయ స్థలం కోసం ఇప్పటికే పలుమార్లు సర్వే చేశారు. శంషాబాద్ నుంచి 310 కిలో మీటర్లు దూరం ఉండడంతో ఈ ప్రాంతానికి ఎలాంటి సమస్య ఉండకపోవచ్చని భావిస్తున్నారు. తాజాగా పార్లమెంట్ సమావేశాల్లోనూ ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ఈ అంశాన్ని లేవనెత్తారు. 2016లో రైట్స్ అనే సంస్థ పునుకుడు చెలక ప్రాంతంలో సర్వే చేసి నివేదిక ఇచ్చింది. 2019 ఆగస్టు 20న ఏఏఐ ఆధ్వర్యంలో త్రిసభ్య బృందం రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిజామాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లోనూ పర్యటించింది. 2020 ఆగస్టు 18న ఆరు ప్రతిపాదిత విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో గరిష్ఠ వరదల స్థాయి నివేకదిను కోరుతూ ఆర్అండ్‌బీ ఇంజినీరింగ్ చీఫ్‌కు లేఖ రాశారు. ఇందులో వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలోని వసంత్‌నగర్, మహబూబూనగర్‌లోని దేవరకద్ర, నిజామాబాద్‌లోని జక్రాన్‌పల్లిలో విమానాశ్రయాలు ఏర్పాటు చేసేందుకు నివేదిక అందించారు. సర్వే చేసిన అనంతరం కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయం నిర్మించవచ్చని ఏఏఐ తేల్చింది.ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు చివరకు పాల్వంచ గుడిపాడు ప్రాంతంలో పర్యటన చేయనుండడంతో జిల్లా వాసుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. భద్రాద్రి జిల్లాలో అశ్వాపురం హెవీవాటర్ ప్లాంట్, సింగరేణి, సారపాక బీపీఎల్, పాల్వంచ ఎన్ఎండీసీ, నవభారత్ పరిశ్రమల అధికారులు ఎక్కువగా ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. దీంతోపాటు ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ఉండడంతో వివిధ ప్రాంతాలు, దేశాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే బాగుటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# జగిత్యాలను అన్ని అభివృద్ధి హంగులతో అభివృద్ధి చేపడుతాం:మంత్రి కేటీఆర్



జగిత్యాల, ఏప్రిల్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్ పట్టణ కౌన్సిలర్లతో కలసి హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ను కలసి అభివృద్ధి పనులపై నివేదిక సమర్పించి వివరించారు. జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి పథములో నడిపించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా జగిత్యాల పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న జోన్ల సమస్య పరిష్కరం మంత్రితో సుమారు గంట పాటు పట్టణములోని వివిధ

## యావర్ రోడ్ విస్తరణ పనులను వెంటనే చేపట్టాలి:ఎమ్మెల్యే సంజయ్ కుమార్
## జర్నలిస్టులకు రిటైర్డ్ ఎస్సారెస్పీ ఉద్యోగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు
## స్టేడియం బైపాస్ రోడ్ జంక్షన్లు మరియు మార్కెట్స్‌ల అభివృద్ధికి చర్యలు

సమస్యలు మరియు అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. జగిత్యాల మున్సిపల్ నూతన భవనమునకు స్థలాన్ని కేటాయించాలని జర్నలిస్టులకు ధరూర్ క్యాంపులోని ఇండ్లు నిర్మాణం ఎస్సారెస్పీ రిటైర్ట్ ఉద్యోగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని కోరగా స్పందిచిన మంత్రి కేటీఆర్ జిల్లా కలెక్టర్ గుగులోత్ రవికి ఫోన్ చేసి స్థలం డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు చేయాలనీ ఆదేశించారు. యావర్ రోడ్ విస్తరణను వెంటనే చేపట్టి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. డివైడర్ల ఏర్పాటు జంక్షన్ల అభివృద్ధి సెంట్రల్ మీడియన్ బైపాస్ రోడ్లను అభివృద్ధి చెయాలని సూచించారు. నూకపెల్లిలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణమును వేగవంతం చేసి అర్హులైన నిరుపేదలకు అందిచాలన్నారు. పట్టణములో స్టేడియం నిర్మాణంతో పాటు ఇంటిగ్రేటేడ్ మార్కెట్లు స్మశాన వాటికలను మినీ ట్యాంక్ బండ్ అన్ని హంగులతో తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాని మంత్రి అన్నారు. పట్టణంలో అంతర్గత రోడ్లు డ్రైనేజి నిర్మాములతో పాటు శివారు ప్రాంతాలలో గల చెరువులలోకి డ్రైనేజి వాటర్ కలవకుండ మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పట్టణములో అదనముగా వైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు కృషి చెయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో వైస్ చేర్మెన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్ బొడ్ల జగదీశ్ కుసరి అనిల్ క్యాదాసు నవీన్ చుక్క నవీన్ జుంబర్తి రాజ్ కుమార్ నాయకులు బోగ ప్రవీణ్ కూతురు శేకర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## జీవితకాల రక్ష కరోనా టీకా
## జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్

మహబూబాబాద్, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి: నెల్లికుదురు మండల జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ శనివారం రోజున నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా టీకాను తీసుకున్నారు,తదనంతరం వారు మాట్లాడుతూ 45 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కరోనా టీకాను తీసుకోవాలని జీవితకాలం మొత్తం మనకొక రక్షణల పనిచేస్తుందని కరోనా మహమ్మారి నుండి మనకు మనం కాపాడుకోవడానికి ఈ సమాజాన్ని కూడా కాపాడే బాధ్యత ప్రతి పౌరునికి అవసరమని నెల్లికుదురు జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ కోరారు.

## పేద ప్రజలకు వరంలాంటిది సీఎం రిలీఫ్ ఫండ్
### ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడిపల్లి, ఏప్రిల్10 (ప్రజాపాలన ప్రతినిధి) : సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకా నగర్ డివిజన్ కు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. చిల్కానగర్ డివిజన్ గణేష్ నగర్ కు చెందిన కే. అశోక్ 60,000, పద్మ 60,000,అమరావతి 19,500, అలివేలు 16,000, జనార్దన్ రెడ్డి 13,000, నవీన్ గౌడ్ 60,000, మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో చిల్కానగర్ కార్పొరేటర్ బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ ,మీర్పేట్ హెచ్. బి. కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి,అరటికాయల భాస్కర్ ముదిరాజ్ ,వేముల సంతోష్ రెడ్డి ,గరిక సుధాకర్,పిట్టల నరేష్, శ్రీనివాస్, మహమూద్, శంకర్, ,పంగ మహేందర్ రెడ్డి ,వంశీ ,స్వీట్ హౌస్ రాజు నయాబ్ వెంకటేష్, ఆన్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు





## గెలుపు మనదే కావాలి:మంత్రి శ్రీనివాస్



ఖమ్మం, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:త్వరలో జరగనున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు మనదే కావాలని బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ మంత్రి శ్రీనివాస్ అన్నారు.శనివారం ఖమ్మం రిసార్ట్స్ లో కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షణతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య శ్రీనివాస్. కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి.మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు.దుబ్బాక.హైదరాబాద్ లలో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి ఆయా ప్రాంతాల ప్రజలు బుద్ధి చెప్పారని అదే తరహాలో ఖమ్మం నగరం లో ప్రజలు బిజెపికి అండగ ఉంటారని అన్నారు.పార్టీ నాయకులు. కార్యకర్తలు సమిష్టి కృషితో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషిచేయులని కోరారు.ఖమ్మం లోని 60 డివిజన్ల లో అభ్యర్థులు పోటీలో ఉంటారని.అన్నారు.సమావేశం లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి.బీజేపీ ఖమ్మం ఇంచార్జ్ యాదగిర రెడ్డి. రాష్ట్ర నాయకులు డి.సత్యనారాయణ. తక్కెళ్లపల్లి నరేందర్. ఉదయ్ ప్రతాప్,జిల్లా నాయకులు వీరభద్రం.నున్నా రవి,శ్యామ్ రాథోడ్,రుద్ర ప్రదీప్, వాసుదేవ రావు,చావా కిరణ్, టేకుమట్ల వీరు గౌడ్, దొడ్డ అరుణ.ఉపేందర్ గౌడ్,పాల్గొన్నారు.

## రాళ్ల వాగు బ్రిడ్జి మరమ్మతులు వెంటనే చేపట్టాలి:బిజెపి



మంచిర్యాల టౌన్,ఏప్రిల్10,ప్రజాపాలన ప్రతినిధి:రాళ్ల వాగు బ్రిడ్జి మరమ్మతులు వెంటనే చేపట్టాలని కోరుతూ వంతెన వద్ద బిజెపి నాయకులు శనివారం నిరసన తెలిపారు. మంచిర్యాల బి జె పి పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు అధ్వర్యంలో బై పాస్ రోడ్ లో గల రాళ్ల వాగు బ్రిడ్జి రెండు నెలల క్రింద బ్రిడ్జి కూలిన ఇప్పటి వరకు మరమ్మతులు చేయక పోవడాన్ని ప్రశ్నించారు. వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రెండు నెలల క్రిందట బ్రిడ్జి కూలిన కూడా ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టక పోవడం తో రంగపెట, అండలమ్మ కాలనీ ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది అని అన్నాను. రెండు నెలల కిందట మున్సిపల్ చైర్మన్ సందర్శించి వెంటనే మరమ్మతులు చేపట్టి శాశ్వత బ్రిడ్జ్ నిర్మాణం చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అని అన్నారు. కేవలం రోడ్డు కు ఇరు వైపుల గోడలు కట్టి వదిలేశారని అన్నారు. వెంటనే ఎప్పటికైనా ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్మన్ స్పందించి రంగపెట , అండలమ్మ కాలనీ ప్రజలకు శాశ్వత రోడ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ ప్రాంత ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి లు బొయిని హరికృష్ణ, గాజుల ప్రభాకర్, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొద్దున మల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముదాం మల్లేష్, కిసాన్ మోర్చా నాయకులు పచ్చ వెంకటేశ్వర్లు, నాగుల రాజన్న, ఎడ్ల చంద్ర శేకర్, తోట మల్లికార్జున్, పచ్చ స్వప్న రాణి, దయాకర్, కాయితి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పట్లూరు గ్రామాన్ని పారిశుద్ధ్య రహితంగా తీర్చిదిద్దుతా
### టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దేవరదేశి అశోక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా పాలన : పట్లూర్ గ్రామాన్ని పారిశుద్ధ్య రహితంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దేవర దేశి అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్పల్లి మండల పరిధిలో గల పట్లూరు గ్రామంలో మీతో నేను కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం పనులు ఆశించిన స్థాయిలో లేవని గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ కు సూచించారు. ఎమ్మెల్యే సూచన మేరకు సర్పంచ్ భర్త అశోక్ స్పందిస్తూ గ్రామంలో పారిశుద్ధ్యం పనులను దగ్గర ఉండి చేయించడం విశేషం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు నెల నెలా జీతాలు సక్రమంగా రావడం లేదని వివరించారు. జిపి నుండి చెక్కులను విడుదల చేసినా బడ్జెట్ రాలేదని సంబంధిత అధికారులు తిప్పి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో సఫాయి కర్మచారులకు జీతాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కేసీఆర్ నిర్ణయం హర్షణీయం:ఆర్జేసీ కృష్ణ



ఖమ్మం, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:ప్రవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బందికి నెలకు రెండు వేల రూపాయల ఆపత్కాల ఆర్థిక సహాయం తో పాటు కుటుంబానికి 25కేజీల బియ్యం ఇచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని టీఆరెస్ జిల్లా కార్యాలయ ఇంచార్జ్ గుండాల(ఆర్జేసీ)కృష్ణ అన్నారు.విలేఖరుల తో అయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం వలన ప్రవేట్ విద్యాసంస్థల సిబ్బంది కి కొంతమేర వేలు చేకూర్చినట్లేనన్నారు.వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్ లో మరిన్ని నిర్ణయాలు తీసుకుం టారన్నారు.కేసీఆర్ నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.50 లక్షల మంది ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి లబ్ది చేకూరు తుందన్నారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.వారిని ఆదుకునేందుకు ఈ నిర్ణయం కేసీఆర్ తీసుకోవడం ఆయన నిబద్ధత కు నిదర్శనం అన్నారు. ఈ సాయం పొందేందుకు తమ బ్యాంకు ఖాతా వివరాలతో జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ సహాయం విద్యాసంస్థలు తెరిచే వరకు అందుతుందని తెలిపారు.దీనిని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.

## డంపింగ్ యార్డ్ ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి





మేడిపల్లి, ఏప్రిల్10 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతపూర్ డంపింగ్ యార్డ్ లో జిహెచ్ఎంసి హైదరాబాద్ రాంకీ సంస్థ చే ఒక కోటి 30 లక్షలు వ్యయంతో నిర్మాణం చేపడుతున్న సి.ఎన్.డి కన్స్ట్రక్షన్ అండ్ డిమలిటేషన్ డెబ్రీస్ ప్లాంట్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. .రామంతపూర్ పరిసర ప్రాంతాల్లోని చెత్త నంతటినీ రామంతపూర్ డంపింగ్ యార్డ్ లో చెత్త నిల్వ ఉంచే అత్యాధునిక పరికరాలు చేత రూపొందించబడిన ప్లాంట్ను పరిశీలించారు. రామంతపూర్ డంపింగ్ యార్డ్ నుంచి తిరిగి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు పంపించేందుకు చెత్త సేకరించే వాహనాలను అందుబాటులో ఉంచనున్నారు. అదేవిధంగా రామంతపూర్ రామ్ రెడ్డి నగర్ నుండి దేవేందర్ నగర్ వరకు చైన్ లింక్ ఫెన్సింగ్ ఒక కోటి 60 లక్షలతో నిర్మాణం జరుగుతున్న (జి .ఐ .చైన్ లింక్ మేస్ )జాలి 50 ఎంఎం జి .ఐ .పైపులను పరిశీలించి, చైన్ లింక్ ఫెన్సింగ్ లో నాణ్యత లోపం లేకుండా చూడాలని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి క్వాలిటీ కంట్రోల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్ ,నందికంటి శివ, వినీష్ రెడ్డి ,సూరం శంకర్, కమటాల మల్లేష్ ,ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.



ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 11, ఏప్రిల్ 2021

# సంపద కేంద్రీకరణ

ప్రపంచమంతటా ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతుంటే కొద్దిమంది సంపన్నుల వద్ద శత కోట్ల డాలర్లు పోగుబడుతున్న వైనం తీవ్ర ఆశ్చర్యం గొలుపుతోంది. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా ఫోర్బ్స్ పత్రిక విడుదల చేసిన (35వ వార్షిక) సంపన్నుల జాబితాలో విస్తుగొలిపే అనేక అంశాలున్నాయి. ఆర్థిక మాంద్యానికి తోడు కోవిడ్ విపత్తు మూలంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకు పోతున్నదనీ, విశ్వ వాణిజ్యం విలువ తొమ్మిది శాతం క్షీణించిందని ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు వంటి అనేక సంస్థలు పుంఖానుపుంఖాలుగా నివేదికలు వెలువరిస్తుంటే ఈ జాబితా సంపన్నుల వద్ద సంపద మరింత ఎక్కువగా పోగుపడిందని పేర్కొంది. ప్రపంచంలోని 2,755 మంది సంపన్నుల వద్ద 13.1 లక్షల కోట్ల డాలర్ల (ఒక డాలర్‌కు 75 రూపాయలు) సంపద పోగుపడిందని తెలిపింది. గత ఏడాది 2,095 మంది శత కోటీశ్వరుల సంఖ్య కాగా ఈ ఏడాది మరో 660 మంది ఆ రేంజికి ఎదిగారు. కాబట్టి ప్రపంచమంతా దివాలా తీస్తున్నా ఆ కొద్దిమంది మాత్రం మరిన్ని కోట్లు కూడబెట్టుకుంటున్నారన్నమాట. అంటే ప్రపంచ ప్రజలందరు కోల్పోతున్న సంపద ఆ కొద్దిమంది వద్ద కేంద్రీకరించబడుతోందని విదితమవుతోంది. ఇంకా చెప్పాలంటే జనమంతా ఈతి బాధల్తో కొట్టుమిట్టాడుతుంటే కొద్దిమంది శత సహస్ర కోటీశ్వరులు మరింత దిలాసాగా చలాయిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతున్న కొద్దీ సంపన్నుల వద్ద మరింత సంపద పోగు పడుతుండడమే నేటి నయా ఉదారవాద ఆర్థిక విధానాల అసలు రూపం. భారత్ జిడిపి వృద్ధి రేటు 2020లో 7.5 శాతం క్షీణించిందని సాక్షాత్తూ కేంద్రప్రభుత్వమే చెప్పింది. కాగా ఫోర్బ్స్ నివేదిక సంపన్నుల సంఖ్య 102 నుండి 140కి పెరిగిందనీ వారివద్ద పోగుపడిన సంపద కూడా 59,600 కోట్ల డాలర్లకు 'వృద్ధి' చెందిందనీ పేర్కొంది. సంపన్నులున్న దేశాల్లో అమెరికా, చైనా తరువాతి స్థానం భారత్‌దేనని తెలిపింది.

అంతేగాక రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా ఎదగడం గమనార్హం. దేశంలో పేదలు, పేదరికం విపరీతంగా వృద్ధి చెందడం, ప్రపంచ ఆకలి సూచీలో 117 దేశాల్లో భారత్ 102వ స్థానంలోవున్న నివేదిక ఒకవైపు ఫోర్బ్స్ జాబితా మరోవైపు కఠోర వాస్తవాలను వెల్లడిస్తున్నాయి. భారత సంపన్నుల్లో రెండవ స్థానంలో వున్న గౌతమ్ అదానీ సంపద ఏడాది కాలంలో ఏకంగా ఐదు రెట్లు పెరిగిందని ఫోర్బ్స్ స్పష్టం చేసింది. మొదటి మూడు స్థానాల్లోని అంబానీ, అదానీ, శివ నాడార్ల సంపద పది వేల కోట్ల డాలర్లు (రూ.7.5 లక్షల కోట్లు). అంటే 140 మందిలో ముగ్గురికే సుమారు 17 శాతం సంపద పోగుపడిందంటే సంపన్నుల్లో సైతం అంతరం చాలా ఎక్కువగా వుందన్నమాట. దేశంలో నాలుగో సంపన్నుడైన డీ మార్ట్ అధినేత రాధాకృష్ణ దమానీ తమ కుటుంబం కోసం ఇటీవల ముంబాయిలోని మలబార్ హిల్స్‌లో అక్షరాలా వెయ్యి కోట్ల రూపాయల విలువైన ఇల్లు కొనుగోలు చేశారు. ఆ సొమ్ముతో బలహీన వర్గాలకు గృహాలు నిర్మిస్తే సుమారు 20 వేల కుటుంబాలకు నీడనివ్వొచ్చు కదా! అలాగే కోవిడ్ టీకాను పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తున్న 'సీరం ఇండియా' అధినేత సైరస్ పూనావాలా ఈ ఏడాది 1,270 కోట్ల డాలర్లతో ఏడవ స్థానానికి ఎగబాకారు. కోవిడ్ వైరస్ వల్ల దేశంలో లక్షల మంది ప్రాణాలు పోయాయి... కోట్లాది కుటుంబాలు కకావికలమయ్యాయి... కానీ పూనావాలాకు మాత్రం వందల కోట్ల డాలర్లు పోగుబడింది. అంటే దేశ ప్రజలపాలిటి శాపమైన కరోనా ఆయనకు వరంగా మారిందన్నమాట. ఆహా.. ఏమి ఈ వైపరీత్యము! ప్రజలందరి సంపదను కొల్లగొట్టి కొందరికి కట్టబెట్టే నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణం. నిరంతరం కష్టించి సంపద సృష్టించే శ్రమజీవికి ఆ ఫలితం దక్కకుండా బడా కార్పొరేట్లు కాజేస్తున్నారన్నది కఠోర వాస్తవమనడానికి ఫోర్బ్స్ పత్రిక జాబితాను సైతం ఒక సాక్ష్యంగా పేర్కొనవచ్చు. కాని, ఆ దోపిడీకి గురయ్యే అశేష ప్రజానీకం ఈ వాస్తవాన్ని గమనించకుండా వారిని మభ్యపెట్టేందుకు పాలకవర్గ బాకాలు 'దేశం ముందుకు పోతోంది', 'జిడిపి వృద్ధి చెందింది', 'సంపన్న దేశాల సరసన భారత్' వంటి నినాదాలను ముమదుకు తెస్తున్నాయి. 'సంపద సృష్టికర్తలు' అంటూ స్వయానా మోడీ అంబానీ అదానీలను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఈ నయవంచన కోట్లాది భారతీయుల ఆకలి తీర్చదుబీ పేదరికాన్ని రూపు మాపదు. కార్పొరేట్ల అమానవీయ దోపిడీని రూపుమాపే ఉద్యమాలే పరిష్కారం.

# మహాత్మ జ్యోతిరావు పూలే - సామాజిక సేవ !

కులాలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్న కాలం,అశాస్త్రీయ నమ్మకాలతో, మూడాచారాలతో, ఆధిపత్య కులాల ఆగడాలతో, నిమ్నకులాలను అంటరానివారిగా, బానిసలుగా చిత్రీకరించి,ఎలాంటి అవకాశాలు కల్పించకుండా మనుగడ సాగిస్తున్న రోజులవి. దానికితోడు చిత్ర,విచిత్రకరమైన మూడాచారాలతో మహిళలను వంటింటికే పరిమితంచేసి, బానిసలుగాచూసే తరుణంలో ఈ వింతపోకడలను జీర్ణించుకోలేక, నూతన ఆలోచన విధానాలతో భవిష్యత్ తరాలకు ఆదర్శంగా, మార్గదర్శకంగా నిలిచేటటువంటి కార్యకలాపాలకు పూనుకొని చైతన్యం రగిలించిన మహానుభావుడని చెప్పడంలో ఎలాంటి సంశయం అక్కరలేదు. బాల్య వివాహాలు, సతీసహగమనం, వెట్టి,అంటరానితనం, అస్పృశ్యత, వివక్షత లాంటి వాటి నిర్మూలనకై పూనుకొని తమజీవితాలను త్యాగంచేసిన జ్యోతిరావుపూలే జీవితం ఆదర్శనీయం. స్వాతంత్ర్య భారతావనిలో రాజ్యాంగాన్ని రచించి వెనుకబడిన,నిమ్నకులాల పాలిట రిజర్వేషన్ కల్పించి, సమాజంలో తలెత్తుకుని తిరిగే పరిస్థితులు కల్పించినందుకు ఏవిధంగా ఆరాధించబడుతున్నారో అందరికీ తెలిసిన విషయమే. అలాంటి అపరజ్ఞాని పూలేను గురువుగా భావించి,ఆయన ఆలోచనా విధానాన్ని అనుకరించారు అంటే ఎలా మార్గదర్శకులు అయ్యారో తెలియకనే తెలుస్తుంది.అలాంటి తొలితరం చరిత్ర సృష్టించిన మహానుభావుడు జీవితం గురించి యావత్తు సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఎంతైనా ఉన్నది. భారతీయ సమాజంలో బ్రాహ్మణ ఆధిపత్య కులాల చెరనుంచి నిమ్నవర్గాలకు చెందిన పీడిత ప్రజల విముక్తికోసం తనజీవితాన్ని అంకితంచేసి, సమాజంలోని అస్పృశ్యత, అంటరానితనం, అసమానత, మూఢనమ్మకాల నిర్మూలనకై విశేష కృషిచేస్తూ, ముదిరాజ్ కులానికి చెందిన కూడా బహుజనుల ఆరాధ్యదైవంలా పేరుగాంచిన పూలేను సాక్షాత్తు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురువుగా భావించాడు అంటే, అతనికి సమాజంపై గల మక్కువ,నిస్వార్థత,దయాగుణం,పోరాటపటిమ, ధైర్యం, పట్టుదల, నిర్విరామకృషి ఎలాంటిదో తెలియకనే తెలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.జ్యోతిరావు పూలే ఖానవాడి, పురంధర్, పూణేజిల్లా,మహారాష్ట్రకు చెందిన కూరగాయలు వ్యాపారం చేసుకునే గోవిందరావు, చిమ్నాబాయి దంపతులకు 11 ఏప్రిల్ 1827న జన్మించాడు. కాలక్రమేణా తన తండ్రి పీష్వా పరిపాలన కాలంలో పూలవ్యాపారం చేయడం మూలంగా వారి ఇంటి పేరు పూలేగా మార్పుచెందింది.పూలేకు ఏడాది వయసున్నకాలంలోనే తనతల్లి మరణించడంతో మాతృప్రేమకు దూరం అయ్యాడు.ఏడు సంవత్సరాల వయస్సు వరకు మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించి,పేదరిక కారణంతో చదువుమానేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవారు.అతితక్కువ కాలం పాఠశాలకు వెళ్లినప్పటికీ,చదువుపై ఎనలేని మక్కువ ఏర్పరచుకొని,లాంతరు వెలుతురు మధ్యన పుస్తకపఠనం కొనసాగించి ఎన్నో విషయాలపట్ల జ్ఞానం పొందుతూ ఉండటాన్ని, ఇంటిప్రక్కనే ఉన్న క్రైస్తవ పెద్దమనిషి గమనించి,ఆయన తండ్రి గోవిందరావునొప్పించి, 1841లో స్కాటిష్ మిషన్,పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించగా తదుపరి విద్యాభ్యాసం అక్కడ ఆంగ్లంలో కొనసాగింది. 13సంవత్సరాల వయసులోనే తొమ్మిది సంవత్సరాల వయసు కలిగిన సావిత్రిబాయి పూలేను వివాహమాడి,తన విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత,తన కుటుంబ వ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించారు. చిన్నప్పటినుండే పుస్తక పఠనం ద్వారా మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానంపొంది,తను అభిమానించే చత్రపతి శివాజీ,జార్జ్ వాషింగ్టన్ లా జీవితచరిత్ర ప్రభావంవలన దేశభక్తి,నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి.తామస్ రచించిన "మానవ హక్కులు" అనే పుస్తకం అతని ఆలోచనలను ఎంతగానో ప్రభావితం చేసిందని చెప్పవచ్చు.అలాగే అమెరికా స్వాతంత్ర్య పోరాటం పూలేను ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలు అయిన స్వేచ్ఛ,సమానత్వం గురించి లోతుగా ఆలోచింపజేసిందని చెప్పవచ్చు.

తన బాల్యంలోనే బ్రాహ్మణ కులానికి చెందిన సదాశివ బిలాల్ గోవింద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి జీవితకాలం స్నేహంగా మారింది.ఆ చొరవతోనే మిత్రుడు ఆహ్వానం మేరకు 1848లో బ్రాహ్మణ కుటుంబంలో జరిగిన ఒక వివాహ వేడుకకు హాజరైె బీసీ "మాలి" కులానికి చెందినవాడు కావడం మూలంగా కులవివక్షతకు గురయ్యాడు. ఆక్షణం నుండి కులవివక్షతపై పోరాడాలని నిర్ణయించుకొని బ్రాహ్మణులను విమర్శించడమే గాకుండా సమాజంలోని వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ,జ్ఞాన సంపదను అందరికీ అవకాశం ఇవ్వకపోవడానికి అభ్యంతరం తెలుపుతూ, కులవివక్షత, అంటరానితనంపై పోరాడి సమసమాజ నిర్మాణానికి పూనుకోవడం జరిగింది. సమాజంలో స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజాభివృద్ధి జరగదని భావించి,ముందు స్త్రీలకు అక్షరజ్ఞానం నేర్పాలనే తలంపుతో తనభార్య సావిత్రిబాయి పూలేను పాఠశాలకు పంపడం జరిగింది.1848లో బాలికలకోసం పాఠశాలను ప్రారంభించి అన్ని కులాల వారికి అవకాశం కల్పించారు.కానీ అందులో బోధించడానికి గురువులు ముందుకురాకపోవడంతో తానే బోధకుడిగా చేరారు.తర్వాత ఆర్థికపరమైన ఇబ్బందులతో కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేసిన, కొద్దికాలంలోనే తనమిత్రులు గోవింద్ వల్వేకర్ ల సహాయంతో మరల ప్రారంభించడం జరిగింది.అనతికాలంలోనే 1851-52లో మరో రెండు పాఠశాలలను ప్రారంభించి మరింత మందికి విద్యను చేరువచేశారు. ఆసమయంలోనే బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యపై చూపిన నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ విమర్శించడం జరిగింది. 1853లో వితంతు మహిళల అనాథ శిశువులకోసం సేవాసదనం ప్రారంభించి,ఈ సమాజం పట్ల తన సేవాతత్వాని చాటుకున్న మహనీయులు.అలాగే 1864లో బాలహత్య, ప్రతిబంధక్ గృహ స్థాపించి చిన్నారులపట్ల తనప్రేమను చాటుకుంటూ, వితంతువుల అయిన గర్భిణీ స్త్రీలకు అండగానిలుస్తూ వారికోసం ప్రత్యేక గృహాలను ఏర్పాటుచేయడం ఆయనకే దక్కింది.దేశంలో ఇటువంటి కార్యకలాపాలకు పూనుకున్న మొదటివ్యక్తి అనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు. అంటరానితనం విచ్చలవిడిగా అమలవుతున్న సమయంలో, బడుగు,బలహీన వర్గాల ప్రజలు అస్పృశ్యతకు గురవుతున్న సమయంలో 1868న తన ఇంటి వద్దనున్న స్నానాలతొట్టి వద్ద స్నానంచేయడానికి అంటరానివారిగా భావించబడే ప్రతిఒక్కరికి వాడుకోవడానికి అవకాశం కల్పించి,తన మానవీయతను చాటుకున్నారని చెప్పవచ్చు.





1869లో " పౌరోహిత్యం యొక్క బండారం'' అనే పుస్తకాన్ని రచించి,బ్రాహ్మణుల వైఖరిని ఎండగడుతూ,నిమ్నవర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ,సమానత్వం, సమానవకాశాలు, మనిషిని మనిషిగాచూసే సమాజంకోసం తన పోరాటన్నార్తి కొనసాగిస్తూ వచ్చారు.1872లో తాను స్థాపించిన,దేశంలో మొట్టమొదటి బాలహత్య ప్రతిబంధక్ గృహ నుంచి 1872లో ఒక బ్రాహ్మణ వితంతువుకు జన్మించిన కుమారుని దత్తత తీసుకొని ఆదర్శప్రాయులుగా నిలుస్తూ,యావత్తు సమాజాన్ని ఆలోచింప చేయడానికి కృషి చేశారు.శూద్రులను బ్రాహ్మణుల భారీనుండి కాపాడుటకు 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజాన్ని స్థాపించి కార్యక్రమాలలో భాగంగా దేశంలో మొట్టమొదటగా సంస్కరణోద్యమానికి తెరలేపారని చెప్పవచ్చు.ఈ సంస్థలో చేరిన ప్రజలందరూ పురోహితులు అవసరం లేకుండా దేవుళ్ళను పూజించడానికి దోహదపడ్డారు.అలాగే 1877లో "సత్యశోధక సమాజం" తరపున దీనబంధు అనే వారపత్రికను ప్రారంభించి,తాముచేసే,చేయబోయే కార్యకలాపాలతో పాటు,ఉత్తేజాన్ని కల్పిస్తూ,చైతన్యం చేసేటటువంటి సమాచారాలతోపాటు,ఎలాంటి అణిచివేతకు గురవుతున్నారో అక్షరాల సహాయంతో యుద్ధాన్ని తలపించే విధంగా ఉపయోగపడిందని చెప్పవచ్చు. సమాజంలో అంటరానితనంతో పాటు మూఢాచారాలు, ఆర్థికసమస్యలతో నిమ్నవర్గాల ప్రజలు అష్టకష్టాలు పడుతూ, ఆధిపత్య కులాల కారణంగా అణచివేతకు గురవుతున్న సందర్భంలో అన్యాయాలను చూడలేక చైతన్యపరచడంలో అతిప్రధానమైన అంశం విద్యను అందించి,పరిపూర్ణ జ్ఞానవంతులను చేయడమని కాంక్షించి,ఆనాడు దానికితగిన సౌకర్యాలు లేకపోవడం,అలాంటి వాతావరణం కలుగనీయకుండా అడ్డుపడిన, పట్టుదల,ధైర్యంతో ఒక్కడై ప్రారంభించి,తదనంతరం విత్తనంతో పెద్దచెట్టు అయినట్టు అలాంటి సేవాతత్వ భావజాలం కలిగిన అనుచరులు,మిత్రులను సంపాదించి,ఒక్కొక్కసమన్య నిర్మూలనకు ఒక వ్యవస్థను ఏర్పాటుచేస్తూ,ప్రణాళికాయుతంగా అమలు పరుస్తూ,ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంతో ఎదుర్కొంటూ పీడిత ప్రజల పక్షాననిలుస్తు,అండగా ఉండటంతోపాటు తర్వాత జరిగిన పలురకాల మార్పులకు బాటలువేసే విధంగా ఆదర్శప్రాయుడుగా నిలిచారనడంలో ఎలాంటి ఆవాస్తవంలేదు. తన గులాంగిరి,పూనే సత్యశోధక సమాజ నివేదిక,తృతీయ రత్న,చత్రపతి శివాజీ,రాజ్ భోంస్లే యాలన్,విద్యా కథాతిల్,బ్రహ్మన్ పంతొజి లాంటి రచనలుచేస్తూ యావత్తు సమాజం నివ్వెరపోయే విధంగా ప్రేరణకలిగిస్తూ తనతోపాటు తనజీవిత భాగస్వామి అయిన సావిత్రిబాయి పూలేకుసైతం సమాజాన్ని ఒక కుటుంబంగా పరిచయంచేయడం, అణచివేతకు గురయ్యే ప్రజలను పిల్లలుగా భావించేటట్లుచేసి, మనసులో సేవాతత్వాన్ని రంగరించిపోసి,ఇరువురు తమజీవితాలను సమసమాజ నిర్మాణంకోసం ధారపోసి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తూ, నేటికీ ఆదరించ బడుతున్నారు అంటే కారణం కేవలం వారి నిస్వార్థ,నిష్పక్షపాత,సేవాతత్వం గుణాలే కారణమని చెప్పక తప్పదు. కాలక్రమేణా పరిణామక్రమంలో భాగంగా సామాజిక పరివర్తన చెందుతూ ఉన్నదంటే దాని వెనకాల చరిత్రయొక్క ప్రాధాన్యత ఎంతో సంతరించుకొని ఉంటుంది.ఒక విషయంపట్ల పోరాటంచేసి విజయం సాధించాలంటే చరిత్రలోకి వెళ్లి అలాంటి విజయాలను పరిశీలించి,ఎప్పటికప్పుడు పరిస్థితులకు తగినట్లుగా నిర్ణయాలు తీసుకుంటూ,దాన్ని ఆధారం చేసుకుని ప్రణాళికాయుతంగా అడుగులు వేస్తూ పలువిషయాలలో విజయకేతనం ఎగురవేసిన సందర్భాలెన్నో ఉన్నాయి.ఏ కార్యాన్ని తలపెట్టిన గతంలో దానివి జయాపజయాలను బేరీజు వేసుకుని తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుంది. అంటే ఇక్కడ చరిత్ర యొక్క ప్రాధాన్యత ఏ మేరలో ఉపయోగపడుతుందో అర్థంకాక మానదు. ఇదే కాకుండా ఒకవ్యక్తి యొక్క నిస్వార్థత, నిబద్ధత,పట్టుదల, సామాజికసేవ,ధైర్యం,పోరాటపటిమ లాంటి ఎన్నోగుణాలు పలువురికి అర్థమవుతాయి.కావున చరిత్రను కనుమరుగు చేయకుండా, విద్యలోభాగంగా పాఠ్యాంశాలలో చేర్చి,విద్యార్థుల ఆలోచన వైఖరిలో సకారాత్మకమైన మార్పుతేవడానికి పూనుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆనాడు బహుజనులను చైతన్యవరచుటకు ఇలాంటి మహానుభావులు తమజీవితాలను అంకితంచేసి పోరాడి వారికంటూ సమాజంలో గుర్తింపు తెచ్చిన తరువాత నేడు అజ్ఞానాన్ని తమ స్వార్థపూరిత ఆలోచనలతో వివిధ వర్గాలకు పాల్పడి తమస్వంత లాభార్జనకై అగ్రవర్ణాలవంతు పాటపాడుతూ రాజ్యాధికారానికి దూరం అవుతున్నారని చెప్పవచ్చు.కావున ఒక్కసారి అలాంటి మహనీయుల జీవితాలను చదివి,వారి అడుగుజాడల్లో నడవాలని కోరుకుందాం.

డా.పోలం సైదులు
ముదిరాజ్
9441930361.

## మహాత్మా జ్యోతిరావు పూలే

**(నేడు 'మహాత్మా జ్యోతిరావు పూలే' 194 వ జయంతి సందర్భంగా)**

దేశం...
తెల్ల పాలన కింద
నల్లకాల్ల కింద నలిగిపోతున్నప్పుడు
బతుకటమే సవాళ్లుగా మారి
కొరడా దెబ్బలకు చార్మలు తాటలు ఊడి
నెత్తురు నెత్తురుగా పాయాలుగా
అంటరాని వాడల్లో ప్రవహించి
చావుకేకల ఆర్తనాదాలు
పొలిమేరలు దాటి ... దేశంలో వినపడేది
అప్పుడే...
గుండెలు మండి ఎదురుతిరిగితే
ఓకనాకో మనిషి మహాత్ముడై
మహొజ్వలా తేజస్సులా ప్రకాశించి
శూద్ర – అతి శూద్రుల హక్కులకై ,
చదువుకై కొట్లాడి , పోరాడి తొలి పాఠశాలలు పెట్టి
తెల్లవాళ్లకే పాఠాలు చెప్పి
తొలి ఉపాధ్యాయుడుగా మారాడు...
మనువులకు ముచ్చేమటలు పుట్టించాడు
కోటానుకోట్ల గుండెల్లో వెలుగు కోసం
' జ్యోతి' లా మారాడు
స్త్రీలకు స్వేచ్ఛలేక ,
సంకెళ్ల నియామాలను అమలు జరిపే రోజుల్లో
స్త్రీల స్వేచ్ఛకై సమర రణనినాధం వినపించి
మనుషులుగా మానవులందరికీ
సమాన హక్కులు కావాలని పోరాడిన 'పూలే '
ప్రజలే మహాత్ముడుగా పిలుచుకున్న
ఏకైక పేరు ' మహాత్మా జ్యోతిరావు పూలే '

తంగిరాల.సోని
96 766 09 234

# ఐదేండ్ల అభివృద్ధి నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**రూ. 5149 కోట్లతో సిద్దిపేటను ఎంతో అభివృద్ధి చేయవచ్చు**
**జరిగింది గోరంతే.... చెప్పేది కొండంత**
**రాష్ట్ర నాయకులు దరిపల్లి చంద్రం**
**కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) :ఐదేండ్లలో సిద్దిపేటలో జరిగిన అభివృద్ధికి 5 వేల కోట్ల రూపాయల నిధుల ఖర్చుపై పూర్తి వివరాలను ప్రజలకు తెలిసేలా శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరిపల్లి చంద్రం సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు చెబుతున్నారని, అలాంటి అభివృద్ధి కి చేసిన నిధుల వివరాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణంలో రోడ్లు మాత్రమే అందంగా కనిపిస్తున్నాయని, వార్డుల్లోకి వెళితే రోడ్లు, మోరీలు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా దర్శనిమిస్తున్నాయని మండిపడ్డారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయని పట్టణ ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులకు అవి ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇన్ని వేల కోట్లతో అభివృద్ధి ఎక్కడ జరిగిందో తమకైతే కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అంత నిధులతో సిద్దిపేట రూపురేఖలు మారేలా అభివృద్ధి చేయొచ్చన్నారు. అన్ని నిధులు అభివృద్ధికి ఖర్చు చేశారా లేక తమ స్వంత పనులకు ఖర్చు చేశారా అని ఆరోపించారు. పట్టణంలో ఎంతో మంది నిరుపేదలు సరైన కూడూ, గూడూ లేక అలామటిస్తున్నారని అలాంటి వారి కోసం నిధులు ఖర్చు చేసి వారికి ప్రభుత్వం అండగా




నిలవాల్సిన అవసరం ఉందన్నారు. టీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి చేసేది గోరంత అని చెప్పేది మాత్రం కొండంత ఉందని ఎద్దేవా చేశారు. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎంత మంది అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎన్ని వాటాల కింద పంచుకున్నారోనని అనుమానంగా ఉందని ఆరోపించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, అప్పుడు మున్సిపల్ నిధులు ఎక్కడెక్కడ ఖర్చు చేశారో వాటిపై విచారణ చేయిస్తామని, నిధుల ఖర్చు లెక్కలను బయటపెడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సయేద్ అత్తెక్. మాజర్ మాలిక్.ఫ్యాయజ్. అనిల్. సాయి గౌడ్. మోహన్.నజ్జు. జాబిజుంగ్.మహేష్ పాల్గొన్నారు



## కోవిడ్ నిబంధనలు పాటిస్తూ టికాను తీసుకోండి:ఆర్డీవో వినోద్ కుమార్

మల్లాపూర్, ఏప్రిల్ 10 ప్రజాపాలన ప్రతినిధి :మల్లాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో 45 ఏళ్ళ పైబడిన వారందరికీ కరోనా వ్యాక్సిన్ టికాను తీసుకోవాలిసిందిగా సందేశాన్ని అన్ని గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు ప్రజలకు తెలపడంతో శనివారం మండలంలోని అన్ని గ్రామాల నుండి మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అధిక సంఖ్యలో కరోనా వ్యాక్సిన్ టికాను తీసుకోవడానికి మరియు కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడానికి వందల సంఖ్యలో ప్రజలు వచ్చారు. అదే సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెట్ పల్లి ఆర్డీవో వినోద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా టికాను చేయించుకునేవారిని వరుస పద్ధతిలో ఉండి పరీక్షలు చేయించుకునేలా పోలీస్ సిబ్బందిని నియమించి, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ టికాను తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాకేష్, ఎంపీడీవో రాజా శ్రీనివాస్, ఎంపీవో జగదీష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## టికాను తీసుకున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



మల్లాపూర్, ఏప్రిల్ 10 ప్రజాపాలన ప్రతినిధి :మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవిడ్ వ్యాక్సినేషన్ లో భాగంగా శనివారం మల్లాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది మరియు మల్లాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎంపిడివో రాజశ్రీనివాస్ ఆధ్వర్యంలో కోవిసిల్డ్ వ్యాక్సిన్ టీకా ను వేయించడం జరిగింది. టికాను తీసుకున్న వారిలో ఎంపీవో జగదీష్, మల్లాపూర్ పంచాయతీ సెక్రెటరీ భూమేష్, ముద్దం శ్రావణ్, విజయ్ మిగితా సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ కరోనా సెకండ్ వే వేగవంతంగా వృద్ధి చెందుతున్న తరణంలో వ్యాధి తీవ్రతను తగ్గించే దిశగా కరోనా నిబంధనలు పాటిస్తూ, కోవిసిల్డ్ వ్యాక్సిన్ టికాను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సోఫియా, సూపర్ వేజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొండయ్యకు జాతీయ అవార్డు ప్రధానం



మధిర, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:బహుముఖ కళా సేవకుడు సామజికవేత్త ఆంధ్రరత్న అవార్డు గ్రహీత శ్రీ లంకా కొండయ్యకు పీవీ శత జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక రాష్టాలకు చెందిన 12 పి వి అభిమాన సంఘాలు వివిధ రంగాల్లో వారి వారి ప్రతిభను బట్టి మన తెలుగు తేజం జాతీయ జ్యూరి అవార్డుకు ఎంపిక చేసిన విషయ విధితమే. ఈ అవార్డునుఈ రోజు హైద్రాబాద్ నడి బొడ్డున బిర్లామందిర్ దగ్గర బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర ఆడిటోరియంలొ భారత మాజీ ప్రధాని పి వి నర్సింహారావు జాతీయ స్మారక పురస్కారం పేరిట మన తెలుగుతేజం జాతీయ జ్యూరీ అవార్డు పీవీ వంశీదరుకులు (పీవీ కూటింభికులు )వారి కుమారుడు శ్రీ పీవీ ప్రభాకరావు పీవీ మనుమడు మనవళ్ళు పీవీ కశ్యప్ ఎస్ వి శుభాస్ మరియు యూనిటీ అఫ్ ప్రెస్ అండ్ మీడియా జాతీయ ప్రధాన కార్యదర్శి అనూహ్య రెడ్డి మరియు సభాధ్యక్షులు బహుముఖ ప్రజ్ఞశాలి సాహితి వేత్త వేణు సంకోజు,అవార్డు కమిటీ కన్వీనర్ పి వి రమణ గుప్తా యూనిటీ అఫ్ ప్రెస్ అండ్ మీడియా జాతీయ ప్రధాన కార్యదర్శి తనుగుల జీతేంద్రరావు సినియర్ పాత్రి క్కీలు పోతుగంటి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులు చేతులు మీదగా పూల దండలు, శాలువా ప్రసంసాపత్రం మెమంటోతో ఘనం

## ప్రభుత్వ పాఠశాలలకు సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ వారి ఫర్నిచర్ వితరణ



మధిర ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం జిల్లా మధిర మండలం లోని మాటూరు, సిరిపురం, చిలుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకుసేఫ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ పోతుకూచి శ్రీ కల్యాణ చక్రవర్తిలి గారి చేతుల మీదుగా సుమారు లక్ష రూపాయల విలువైన 32 '%ూ%' టైప్ ఇనుప కుర్చీలు,15 సీలింగ్ ఫాన్స్ అందచేయటం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన %వీజూొ%. ప్రభాకర్ గారు మాట్లాడుతూ %ంశీట్ఖుతీవ% జాబ్స్ చేసుకుంటూ కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనిస్తున్న సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు కళ్యాణ్ గారు మాట్లాడుతూ తమ సంస్థ ప్రతి సంవత్సర%శీ% ప్రాజెక్ట్ అక్షరక్రింద నిరుపేద ప్రతిభ కల 50 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నాం అని తెలుపుతూ ఈ సంవత్సర%శీ% లిప్రాజెక్ట్ ఉదారతలి క్రింద ప్రభుత్వ పాఠశాలలకు కుర్చీలు,ఫాన్స్ అందించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేఫ్ హాండ్స్ ఫౌండేషన్, ఖమ్మం సభ్యులు శ్రవణ్, సతీష్ , శ్రీనివాస్,సేఫ్ హాండ్స్ ఫౌండేషన్ మధిర ప్రాంత సమన్వయ కర్తలు వేదేపల్లి శ్రీనివాసరావు, సంక్రాంతి శ్రీనివాసరావులతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాయికృష్ణ, సలీం, శంకర్ రావులు పాల్గొన్నారు.

## 45 సంవత్సరాలు దాటిన వారందరికీ కోవిడ్ టీకా వేయాలి

**జిల్లా కలెక్టర్ పౌసుమి బసు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా పాలన : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో 45 సంవత్సరాలు దాటిన వారందరికీ కోవిడ్ వాక్సినేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు తెలియజేశారు. శనివారం వికారాబాద్ పట్టణ ఏరియా ఆసుపత్రి, రామయ్యగూడ ప్రాథమిక హెల్త్ సెంటర్లలలో ఏర్పాటు చేసిన వాక్సినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.వాక్సినేషన్ చేసుకున్న వారితో మాట్లాడారు. మొదటి విడత వాక్సినేషన్ తర్వాత 28 రోజుల తర్వాత రెండో విడత వాక్సినేషన్ చేయించుకోవాలాని సూచించారు. ఈ సందర్బంగా వైద్య అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా టెస్టింగులు, ట్రేసింగులు, ట్రీట్మెంట్లపై దృష్టి సారించాలన్నారు. హెల్త్ వర్కర్లకు, ఫ్రంట్ లైన్ వారియర్స్ 45 సంవత్సరాలు దాటిన వారందరితో పాటు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు అందరికి లక్ష్యం ప్రకారం ఈ నెల 15 వరకు వాక్సినేషన్ వేయాలని తెలిపారు.వాక్సినేషన్ కొరకు ప్రజలు అందరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, వైద్య అధికారులు డాక్టర్ యాదయ్య, డాక్టర్ అరవింద్, మున్సిపల్ కమీషనర్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్కిల్ కమిటీ మరియు సంకల్ప్ కమిటీ సభ్యునిగా నాగిరెడ్డి రఘుపతి



రాయికల్, ఏప్రిల్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతిని జిల్లా నైపుణ్య కమిటీలో సభ్యునిగా ఎంపిక చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా, జిల్లా ఉపాధి కల్పన అధికారి కో ఆర్డినేటర్ గా వ్యవహరిస్తారని జిల్లాలోని పలు శాఖల అధికారులతో కూడిన ఈ కమిటీ "నైపుణ్య సముపార్జన మరియు జీవనోపాధి కోసం జ్ఞాన అవగాహన" (సంకల్ప్-స్కిల్ అక్విజిషన్ అండ్ నాలెడ్జ్ అవేర్నెస్ ఫర్ లైవ్లీహుడ్ ప్రమోషన్) ప్రపంచ బ్యాంక్ సహాయంతో కేంద్ర ప్రాయోజిత పథకం అమలు చేయడంలో భాగంగా జిల్లాలోని నిరుద్యోగ యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిర్వహించు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను, ఒకే రకమైన వృత్తి నైపుణ్య శిక్షణను వేరువేరు శాఖల ద్వారా నిర్వహించకుండా పర్యవేక్షించేందుకు, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు డిమాండ్ ఉన్న కోర్సులలో శిక్షణ ఇచ్చేందుకు గుణాత్మకమైన వృత్తి నైపుణ్య శిక్షణ తరగతుల నిర్వహాణను పరిమాణాత్మకంగా మెరుగుపరచడం, మెరుగైన మార్కెట్ కనెక్టివిటీని తీసుకురావడం కోసం కార్యాచరణ, ప్రణాళికలు రూపొందించేందుకు నైపుణ్య కమిటీ పనిచేస్తుందని ఆయన తెలిపారు.



## కరోనా నివారణకు టీకా వేయించుకోండి

**పీలారం సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నర్సిములు**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ప్రజా పాలన : కరోనా మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్నందున ప్రాణాపాయం కలిగే ప్రమాదం పొంచి ఉన్నదని పీలారం సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నర్సిములు హెచ్చరించారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలో గల పీలారం గ్రామంలో 45 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాల లోపు వారికి కోవి షీల్డ్ టీకాను గ్రామ సిబ్బందికి, పౌరులకు వైద్య సిబ్బంది ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటికి కనబడని శతృవును అంతం చేయాలంటే కరోన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కరోన పరీక్ష చేయించుకున్న వారు, పరీక్ష చేయించుకోని వారు కూడా టీకా తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్యులు సూచించిన నియమాలు పాటిస్తూ కరోనాను తరిమికొడుదామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి భౌతిక దూరాన్ని పాటిద్దామని హితవు పలికారు. ఇంటిలో నుండి రాకపోకలు సాగించేటప్పుడు చేతులను సబ్బుతో గానీ శానిటైజర్ తో శుభ్రం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన నియమాలను పాటిస్తూ మనల్ని మన కుటుంబ సభ్యులను కాపాడుకుందామని వివరించారు. ఈ కార్యక్రమంలో కె.నర్సిములు, చాంద్ పాష, రైతు సంఘం అధ్యక్షుడు పెంటారెడ్డి టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లారెడ్డి, గోపాల్ పెంటయ్య ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను సన్మానించినవెల్గటూర్ రాజక్క పల్లి గౌడ సొసైటీ సంఘం



వెల్గటూర్, ఏప్రిల్ 10( ప్రజాపాలన ప్రతినిధి). : వెల్గటూర్, రాజక్క పల్లి గౌడ సొసైటీ సంఘం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. వెల్గటూర్ మండలం వెల్గటూర్ మండలం ఎల్లంపల్లి లింకు టూ ప్రాజెక్టులో ముప్పునకు గురై ఉపాధి కోల్పోతున్న వెల్గటూర్, రాజక్కపల్లి గౌడ సంఘం సొసైటీ కి అభివృద్ధికి 43 లక్షల 35 వేలు పరిహారం మరియు 4 ఎకరాల భూమి పట్టాను అందజేసినా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం మర్యదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండలం గౌడ సంఘం అధ్యక్షులు బందెల నరసయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బూరగడ్డ సంతోష్ గౌడ్ బందెల రాజేష్ గౌడ్, రంగు రాజయ్య గౌడ్, గడ్డం సత్యనారాయణ గౌడ్, బుర్ర చిలుకలయ్య గౌడ్, మోత్కూరి శేఖర్ గౌడ్ గుండ జగదీశ్వర్ గౌడ్, తె.రా.స ప్రధాన కార్యదర్శి సింహాచలం జగన్ పాల్గొన్నారు.

## కొండాపూర్ రామలింగేశ్వర ఆలయంలో డాక్టర్ శిరీష గురువా రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు



వెల్గటూర్, ఏప్రిల్ 10 (ప్రజాపాలన ప్రతినిధి). వెల్గటూర్ మండలం కొండాపూర్ గ్రామం లో ప్రముఖ వైద్యులు డాక్టర్ గురువారెడ్డి దంపతులు రామలింగేశ్వర స్వామి శివాలయంలో శనివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాస శివరాత్రిని పురస్కరించుకుని తిగుళ్ల విష్ణుశర్మ, ఆలయ అర్చకులు పదిరె నారాయణరావు ఆధ్వర్యంలో శిరీషా గురువారెడ్డి, పుత్రుడు సూర్య తేజ గణపతి అభిషేకం శ్రీ రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు, రుద్రాభిషేకం, బిల్వార్చన,మంత్రపుష్పం మొదలగు పూజా కార్యక్రమాల తీర్థప్రసాద వితరణ అనంతరం శిరీషా గురువారెడ్డి, సూర్య తేజ, రాజిరెడ్డి కుటుంబానికి అర్చకులు ఆశీర్వచనం నిర్వహించారు.

## మాటూర్ ఉపాధ్యాయులకు జాతీయ అవార్డు ప్రధానం




మధిర, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం జిల్లా మధిర మండలం లోని వాటారా ంో హైసక్కూల్ ఉపాధ్యాయులు వేము రాములు, మహ్మద్ చాంద్ బేగం లకు పీవీ శత జయంతి ఉత్సవాలు సందర్బంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక రాష్టాలకు చెందిన 12పి వి అభిమాన సంఘాలు వివిధ రంఘాల్లో వారి వారి ప్రతిభను బట్టిమన తెలుగు తేజం జాతీయ జ్యూరి అవార్డుకు ఎంపిక చేసి ఈ అవార్డునుశుక్రవారం హైద్రాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర ఆడిటరియంలొ ప్రధాని పి వి నర్సింహారావు జాతీయ స్మారక పురస్కారం పేరిట మన తెలుగుతేజం జాతీయ జ్యూరీ అవార్డు కమిటీ శాలువా ప్రసంసా పత్రం మెమంటోతో ఘనంగా సత్కరించి అవార్డు ప్రధానం చేసారు .కళా రంగం, కవితా రంగం లో వీరు చేసిన సేవలకు గుర్తింపు గా ఈ అవార్డు రావటం పలువురు అభినందనలు తెలియజేసారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పాలేరు ఏప్రిల్ 10 ప్రజాపాలన( ప్రతినిధి) :ఖమ్మం జిల్లా:- నేలకొండపల్లి మండలంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పాలేరు డివిజన్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక నేలకొండపల్లి పొట్టిశ్రీరాములు సెంటర్లో ప్రైవేట్ టీచర్లందరికీ నెలకు 2000 రూపాయలు 25 కేజీల బియ్యం ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు సాగర్ మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న ప్రైవేట్ టీచర్లను ప్రభుత్వం గుర్తించి కొంత ఆర్థిక సహాయం అందించడం ద్వారా టీచర్లకు కొంత ఊరట కలిగినప్పటికీ కనీసం 6000 రూపాయలు చెల్లిస్తే పూర్తి న్యాయం జరుగుతుందని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రయివేట్ ఉపాధ్యాయునికి అన్యాయం జరక్కుండా అందరికీ కెసిఆర్ అందించే సహాయం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు అలాగే నాగార్జునసాగర్ లోఆత్మహత్య చేసుకున్న రవికుమార్ ,అక్కమ్మ దంపతుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు మరియు వారి ఆత్మశాంతి కోసం కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు . ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్ నేలకొండపల్లి మండల నాయకులు పుల్లయ్య ,నర్సింహా రావు ,మద్దెల అయోధ్య,గంజికుంట్ల విజయ్ కుమార్,రమేష్ ,బాలాజి ,వెంకట్ ,రామకృష్ణ ,రామారావు హ,రత్తయ్య ,జానీ ,అంజయ్య , అయోధ్యరామయ్య ,లక్ష్మి, రేణుక, రాజ్యలక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు



## మెగా లోక్అదాలత్ కార్యక్రమం



మధిర, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి: మధిర కోర్టులో ప్రారంభమైన మెగా లోక్ అదాలత్.. ఈ కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి మరియు అదనపు సివిల్ జడ్జి శ్రీ కే శ్రీకాంత్ అండ్ ధీరజ్ కుమార్ పాల్గొనగా, ఈ క్రమంలో ఏపీపీ నాగలక్ష్మి న్యాయవాదులు కోటేశ్వరరావు, డి .జగన్ మోహన్ రావు , జనార్దన్ రావు , భైరవభట్ల శ్రీనివాసరావు,%ు%. వెంకట్రావు, %వీ%. మధుసూదన్ రావు, జింకల రమేష్ చింతల గోపాల్ ,%దీ%. పుల్లారావు పాల్గొని లోక్అదాలత్ కార్యక్రమానికి సహకరిస్తున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మధిర టౌన్ సిఐ మురళి, వైరా సీఐ వసంత కుమార్ ,మధుర టౌన్ ఎస్ఐ ఉదయ్ కిరణ్ ,ఎర్రుపాలెం ఎస్సై ఉదయ్ కిరణ్, బోనకల్ ఎస్ఐ కొండలరావు ,మధిర రూరల్ ఎస్సై రమేష్ పాల్గొన్నారు...






## దిక్కులేనివారికి ఆశ్రమం దిక్కు

బాలాపూర్: ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి: మతిస్థిమితం కోల్పోయి నిస్సహయస్థితిలో వున్న వ్యక్తికి మాతృదేవోభవ ఆశ్రమం ఆధ్వర్యంలోని పునర్జన్మ. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉన్న నాదర్గుల్ గ్రామంలో మతిస్థిమితం కోల్పోయి పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి తుక్కుగూడ వెళ్ళేదారితో రోడ్డు డివైడర్ పై మాసిన బట్టలతో పడవేసిన వ్యర్థాలను తింటూ తిరుగుతు నటువంటి వ్యక్తిని (పేరు చెప్పడంలేదం,వయస్సు 40సం,,లు) గురించి స్థానికులు సమాచారం అందించడంతో మాతృదేవోభవ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరి,ఆశ్రమ సిబ్బందితో కలిసి,పహడిషరీఫ్ పోలీసుల ఆధ్వర్యంలో అతనిని చేరదీసి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించడం జరిగింది. ఆశ్రమ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.... త్వరలోనే ఇతనికి మంచి పౌష్టికాహారం, వైద్యన్ని అందించి మాములు స్థితికి తీసుకువచ్చి అతని కుటుంబ సభ్యుల వివరాలను కనుగొని వారి చెంతకు చేర్చుతాముని అన్నారు. ఈ కార్యక్రమంలో పడి షరీఫ్ పోలీస్ సిబ్బంది, టిఆర్ఎస్ అభిమానుల పెద్దలు పాల్గొన్నారు.

## కాంత దేవి మార్వాడీ మృతి



బెల్లంపల్లి మార్చి 10 ప్రజాపాలన ప్రతినిధి :బెల్లంపల్లి పట్టణంలో ని మార్వాడీ లకు చెందిన నిజామాబాద్ కిరాణా షాప్ యజమాని ఘన శ్యామ్ భార్య కాంత దేవి( 68) శనివారం నాడు గుండే పోటు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, కాంతదేవి మృతికి స్థానిక రేషన్ డీలర్ల సంగం ప్రతినిధి రాజ్ కుమార్ పాండే, వస్త్ర,కిరాణా,బులియన్ మార్కెట్ ల సంఘాల ప్రతినిధులు సందర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


# హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:ఆర్టిసి డిపో యాజమాన్యం ఆర్థికాదాయం పెంచుకోవడం పట్ల దృష్టి సారించడం అభినందనీయమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ డిపో ఆవరణలో హెవీ మోటర్ డ్రైవింగ్ స్కూల్ ను డిపో మేనేజర్ దైవాదీనం ఆధ్వర్యంలో డ్రైవింగ్ స్కూల్ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి డ్రైవింగ్ నేర్చుకునే బస్సును ప్రారంభించారు. డిపో మేనేజర్ దైవాదీనం మాట్లాడుతూ..16 మంది చొప్పున ఒక బ్యాచ్ ను ఏర్పాటు చేసి థీరీ క్లాసులు, డ్రైవింగ్ అభ్యాస శిక్షణ యిస్తామని వివరించారు. ఒక్కొక్క శిక్షణ అభ్యర్థి 15,600 రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. డిపో ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారికి ఆర్టిసి డిపోలో డ్రైవర్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. శిక్షణ పొందిన అనంతరం డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఇస్తామని శిక్షణార్థులకు భరోసా కల్పించారు. ప్రస్తుతం డిపోలో 78 బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందులో 32 బస్సులు సాధారణం, 2 బస్సులు ఎక్స్ ప్రెస్ బస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. 44 ప్రైవేట్ వ్యక్తులకు చెందిన బస్సులు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ భేగం, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీ ముత్తహార్ షరీఫ్, డివిఎం రమేష్, డిపో మేనేజర్ దైవాదీనం, యూనియన్ చైర్మన్ జివికె రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు, పార్టీ నాయకులు కార్యకర్తలు శిక్షణ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా కామ్రేడ్ రజబ్ అలీ 25వ వర్ధంతి వేడుకలు



మధిర,ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి: సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మాస్కులు పంపిణీమధిర పట్టణంలోని ఆర్ వి కాంప్లెక్స్ వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు ఆధ్వర్యంలో శనివారం కామ్రేడ్ రజబ్ అలీ 25 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజబ్ అలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం ప్రజలకు ఉచిత మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రవిబాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు గా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన మహనీయుడు రజబ్ అలీ అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించిన ప్రజలు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, నిబద్ధత కలిగిన నాయకుడిగా మంచి గుర్తింపు పొంది తన ఊపిరి పోయేంతవరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని వారు అన్నారు. ప్రస్తుతం కరోనా విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించి భౌతిక దూరాన్ని పాటించాలని కోరారు. మాస్కులు ధరించని వారికి ప్రభుత్వం రూ 1000 రూపాయలు జరిమానా విధించటం జరుగుతుందని, తమ వంతు కర్తవ్యంగా కరోనా నివారణలో భాగంగా ప్రజలకు ఉచిత మాస్కులు పంపిణీ చేయడం జరిగి

## కామ్రేడ్ రజబ్ అలీ గారి 25 వ వర్ధంతి వేడుకలు

భద్రాద్రికొత్తగూడెం, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న సిపిఐ ఆఫీస్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముద్దుబిడ్డ అలుపెరుగని పోరాట యోధుడు తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఉమ్మడి జిల్లాలకు సేవలందించిన ప్రజా నాయకుడు కామ్రేడ్ రజబ్ అలీ గారి 25 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హాజరై వారు మాట్లాడుతూ ఆనాడు నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పని చేసిన మహోన్నత వ్యక్తి ప్రజా ప్రతినిధిగా చీకటిలో ఉన్న అభివృద్ధికి నోచుకోని ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు వెలుగు నింపిన నాయకుడిగా అలుపెరగని పోరాటాలు చేసి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజల మనిషి రజబ్ అలీ అని కొనియాడారు రజబ్ అలీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సుజాతనగర్ సిపిఐ మండల కార్యదర్శి భూక్య దసురు సహాయ కార్యదర్శి కోమారి హనుమంతరావు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు ఆటో యూనియన్ జిల్లా నాయకులు వేల్పుల భాస్కర్ మండల నాయకులు వీర్ల మల్లేష్ నిమ్మలగూడెం సర్పంచ్ బండి రమేష్ ఎస్. ఎమ్. సి. చైర్మన్ కోమారి కృష్ణ ఆటో యూనియన్ నాయకులు వీర్ల దుర్గాప్రసాద్ మంగ్య. శ్రీను భాగం కృష్ణ చందు తదితరులు పాల్గొన్నారు




## ప్రతి ఒక్కళ్ళు కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలి:మొండితోక లత




ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాల్టీలో పనిచేస్తున్న సిబ్బంది అందరు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సిన్లు వేయించుకోవాలని చైర్ పర్సన్ లత గారు మరియు కమిషనర్ రమాదేవి గారు సూచించడం జరిగింది. ఈ సూచనమేరకు ఈరోజు మున్సిపల్ సిబ్బంది అందరూ మొదటి విడత వ్యాక్సిన్ని మధిర ప్రభుత్వం హాస్పిటల్ లో వేయించాకోవడం జరిగింది. కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న తరుణంలో సిబ్బంది అందరూ మాస్కులు ధరిస్తూ, శానిటైజర్ లు వాడుతూ మనమందరం ప్రజలకు సేవ చేయాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



మధిర,ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి:శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి బంజర కాలనీ మధిర దేవాలయం నందు దాతలు వజ్రాల శ్రీనివాస్ రెడ్డి దంపతులు మరియు వేణు ముద్దుల ప్రతాప్ రెడ్డి దంపతులు సహకారముతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు %ప్రశీఅనముశ్రీఖ%ముత్తయ్య చల్లా శ్రీనివాస్ రెడ్డి గంగవరపు వీరారెడ్డి కటకం నరసింహారావు కృష్ణ సూరి ఆలయ అర్చకులు శ్రీనివాస్ అనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.వర్తక సంగం లో వేంచేసి ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర అన్న గోవిందం ప్రతి శనివారం జరుగును ఈకార్యక్రమానికి దోసపాటి విజయ్ భార్య అనుపమ వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగును ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం పేదలకు శనివారం గోవింద స్వామి గోవింద స్వామి అన్నదానం చేయటం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆ స్వామి కృప ఆ పేదలకు ఎప్పుడూ ఉండాలని కోరుతున్నారు

## లారీ ఢీ:వ్యక్తికి గాయాలు




ఖమ్మం, ఏప్రిల్ 10, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం సాయిబాబా గుడి ఎదురుగా లారీ ఢీకొనడంతో ఒకరికి తీవ్రంగా గాయాలు కావడం జరిగింది. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా మధిర 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రామారావు మరియు పైలెట్ రాజు సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదాన్ని గుర్తించి కే నాగరాజు వయసు 40 సంవత్సరాలు ప్రమాదానికి గురి కావడం గమనించి అంబులెన్సో ఎక్కించుకొని ప్రథమ చికిత్స అందించుకుంటూ మధిర ప్రభుత్వ హాస్పటల్ కు కు తీసుకు వెళ్లడం జరిగింది.

## జగన్ ను పరామర్శించిన పొంగులేటి

మధిర ప్రజాపాలన ప్రతినిధి పదో తేదీఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న మధిర పట్టణ టిఆర్ఎస్ నాయకులు , శ్రీ వాసవి అమ్మ వారి దేవ్యాలయం చైర్మన్ కపిలవాయి జగన్ మోహన్ రావు ను శనివారం ఆయన నివాసంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఆయనను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిని, చికిత్స తీసుకుంటున్న వివరాలను పొంగులేటి కి కపిలవాయి జగన్మోహన్ రావు తెలిపారు. భగవంతుడి దయతో త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో, ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.లిలిఈ కార్యక్రమంలో ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, మొండితోక సుధాకర్, డాక్టర్ కోటా రాంబాబు, యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారామిరెడ్డి, చెరుకూరి నాగార్జున , ఆవుల రామ కృష్ణ, దొడ్డా శ్రీ కృష్ణ, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మా కొద్దీ 'గులాంగిరి'- జోతిబా ఫూలే



ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల అనగానే ఎందరో మహానుభావులు జన్మిచిన మరియు పవిత్ర మాసంగా మన అందరికీ తెలిసిందే. గుడ్ ఫ్రైడే,జ్యోతిబా ఎ.్రాలే, డా క్టంగ్ బి.ఆర్.అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ మొదలగు ఉత్సవాలు. ఏప్రిల్ 11న జ్యోతిబా ఫూలే 195 వ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ప్రస్తుతం కరోన మహమ్మారి రెండవ దశ ఉధృతంగా ఉన్నది. అందరూ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ మాస్కులను దరించి,బౌతిక దూరాన్ని పాటిస్తూ జయంతి ఉత్సవాను జరుపుకొవ్వాలని అందరికీ మనవి.సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోట మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయులు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు ఫూలే గా మార్పు చెందింది. జోతిరావ్‌కి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో ఫూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ ఫూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జోతిరావ్‌కు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు%ి3ి%. సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో ఫూలే పరిచయం జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు ఫూలే. జోతిరావ్‌కు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజి, జార్జ్ వాషింగ్టన్‌ల జీవితచరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది.అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న , ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనాలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొుక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే.జోతిబా ఫూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు ఫులే (1827 ఏప్రిల్ 11 – 1890 నవంబరు 28) ఒక భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలుగా, అన్నిరకాలుగా అణచివేతకుగురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. అతను భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడు. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి ఫూలే ప్రజల్లో చెట్కతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి ఫూలే దత్తత తీసుకున్నాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని ఫూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటిసంస్కరణోద్యమం. శూద్రులను బ్రాహ్మణ చెర నుండి కాపాడటమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశం. ఈ సంస్థ సభ్యులు పురోహితుల అవసరం లేకుండానే దేవుణ్ణి పూజించేవారు.ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించాడు. సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రెట్కతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవాడు. శెత్కర్యాచ అస్సోడ్ (కల్టివేటర్స్ విప్‌కార్డ్) పుస్తకం సామాజిక ప్రాముఖ్యం గలది. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు ఫూలే. దుర్మార్గమైన కులవ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన కోరుకున్నాడు. ఆయన ఆలోచనలకి, విశ్లేషణకి 'గులాంగిరి' అద్దం పడుతుంది. మనుషుల చుట్టూ బ్రాహ్మణులు చుట్టిన దాస్యపు సంకెళ్ళ నుండి వాళ్ళు విముక్తికావడం, తోటి శూద్రుల నిజపరిస్థితిని బహిర్గతం చేయడం, ఇవి ఏకాస్త విద్యనెట్కనా నేర్చిన శూద్రసహోదరుల కర్తవ్యాలు. ప్రతిగ్రామంలోనూ శూద్రులకు పాఠశాలలు కావాలి. కానీ వాటిలో బ్రాహ్మణ ఉపాధ్యాయులు మాత్రం వద్దన్నాడు.బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని ఫూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధించవలసిరావడంతో ఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావ్‌ఫూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు%ి6ి%. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులెట్కన గోవింద్, వల్వేకర్‌ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851–52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని ఫూలే విమర్శించేవాడు. ఏప్రిల్ మహనీయుల మాసం. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి వాళ్ళు అని చెప్పాడు. మహాత్మాఫూలే ఆధునిక భారతదేశ సమాజంలో అందరికంటే గొప్ప శూద్రుడు. హిందూ సమాజంలో అగ్రకులాలవారి బానిసలుగా బతుకుతున్న కిందికులాల వారిలో తమ బానిసత్వంపట్ల ఆయన చెట్కతన్యం రగిలించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ ఫూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారతదేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆ మహనీయునికి సమర్పించాలని నిర్ణయించుకొన్న గౌరవ కానుక మహాత్మ ఫూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి'. సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ ఫూలే 1890 నవంబరు 28న కన్నుమూశాడు. ఆ మహనీయులను తలచుకొంటూ వారు చూపిన మార్గంలో యువత నడువాలని కోరుకుంటూ దేశ అభ్యున్నతికి పాటుపడాలని మనవి.

**– వెంకట్ తాల్కా**

# కోవిడ్ విజృంభిస్తోంది..ప్రజారోగ్యం, జీవనోపాధులను కాపాడదాం...

ఉపాధి సంక్షోభం కూడా పెరుగుతుండడంతో ఉపాధి హామీ పథకాన్ని ఏడాదిలో కనీసం 200 రోజులకు విస్తరించి, వేతనాలు పెంచాలి. అది జరిగేవరకు, రాష్ట్రాల్లో అమలు చేసిన పని దినాలకు చెల్లించే వేతనాలకు తగిన రీతిలో కేటాయింపులు వుండేలా చూడాలి. పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు కొంత ఉపశమనం కలిగించేలా పట్టణ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి. కోవిడ్ రెండో దశ విజృంభిస్తుండడంతో భారత్ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఏప్రిల్ 4వ తేదీన రికార్డు స్థాయిలో రోజువారీ కేసులు లక్ష దాటాయి. మొత్తంగా 1,03,709 కేసులు నమోదయ్యాయి. మూడు రోజుల తర్వాత, ఏప్రిల్ 7వ తేదీన ఈ సంఖ్య ఇంకా పెరిగింది. 1,26,260 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇది, ప్రపంచంలోనే రోజువారీ కేసుల్లో అత్యధికం. మరణాల రేటు కూడా పెరుగుతోంది. ఈ పరిస్థితులకు ప్రభుత్వం ఏమాత్రమూ సన్నద్ధంగా లేదని చెప్పడం ఇక్కడ చాలా సర్వసాధారణమైన అంశం. ఇందుకు విరుద్ధంగా, మోడీ ప్రభుత్వం జనవరి లోనే అధ్వాన్న పరిస్థితులు ముగిసిపోయినా యన్నట్లుగా వ్యవహరిస్తోంది. పైగా ఆర్థిక పునరుద్ధరణ బాగా జరుగుతోందనే నమ్మకంతో వుంది. ఆరోగ్య రంగంలో, ఆర్థిక సంక్షోభ సమయంలో ప్రజలకు ఉపశమనం కల్పించడంలో రెండు రంగాల్లో కూడా మోడీ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. 2021–22 సంవత్సరానికి సమర్పించిన కేంద్ర బడ్జెట్‌లో ఈ విషయం స్పష్టమైంది. ఆరోగ్య రంగానికి కేటాయింపుల్లో కనీవినీ ఎరుగని రీతిలో 137 శాతం పెంచినట్లు బడ్జెట్‌లో చాలా అద్భుతంగా చెప్పుకుంది. కానీ వాస్తవానికి చూసినట్లైతే, బడ్జెట్‌లో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ రంగానికి చేసిన కేటాయింపులు తగ్గాయి. 2020–21 సంవత్సరానికి జరిగిన వాస్తవ వ్యయంపై 9.6 శాతం తగ్గినట్లు చూపిస్తోంది. అలాగే ప్రభుత్వం రూపొందించిన వ్యాక్సినేషన్ విధానం కూడా చాలా గందరగోళంగా, పరస్పర విరుద్ధంగా వుంది. ఇప్పటివరకు అత్యవసర వినియోగం నిమిత్తం రెండు వ్యాక్సిన్లను ఆమోదించారు. అవి ఆస్ట్రాజెనికా కు చెందిన కోవిషీల్డ్, భారత్ బయోటెక్ కి చెందిన కోవాక్సిన్. మూడో దశ ట్రయల్స్‌లో భాగంగా వినియోగించడానికి వివాదాస్పదమైన రీతిలో కోవాక్సిన్‌ను ఆమోదించినప్పటికీ... నియంత్రణా సంస్థ మాత్రం ఇంకా రష్యా వ్యాక్సిన్ స్పుత్నిక్–వి కి అనుమతి ఇవ్వలేదు. ప్రస్తుతం 35 దేశాల్లో దీన్ని ఉపయోగిస్తున్నా భారత్ కంపెనీ తయారు చేయడానికి ఇంకా ఆమోద ముద్ర పడాల్సి వుంది. కరోనా తీవ్రత ఎక్కువగా వున్న రాష్ట్రాల్లో వ్యాక్సిన్ నిల్వలు చాలా వేగంగా హరించుకుపోతుండడంతో వ్యాక్సిన్ సరఫరాలో ఇప్పటికే కొరత వుంది. ఏప్రిల్ 1వ తేదీ నుండి 45 ఏళ్ళకు పైబడిన వారికి వ్యాక్సిన్ ఇచ్చే సమయంలోనే ఈ పరిస్థితి నెలకొంది. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయడంలో, అమలు చేయడంలో వైఫల్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. స్పుత్నిక్–వి వ్యాక్సిన్‌ను వెంటనే వినియోగించడానికి మాత్రమే ప్రభుత్వం చూడరాదు. కేవలం సింగిల్ డోసు మాత్రమే సరిపోయే జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాక్సిన్ ఉత్పత్తికి లైసెన్స్ కూడా సంపాదించాలి. కోవోవాక్స్ మాదిరిగా భారత్‌లో సీరం ఇనిస్టిట్యూట్ రూపొందించే నోవావాక్స్ వ్యాక్సిన్‌ను వేగిరపరచాలి. కేంద్రం ప్రకటించిన ఆత్మనిర్భర్ స్వస్థ్య భారత్ యోజనకు తక్షణమే నిధులను అందచేయాల్సి వుంది. ప్రాథమిక, మాధ్యమిక, ప్రాదేశిక ఆరోగ్య వ్యవస్థల్లో, ఇతర ప్రజారోగ్య కేంద్రాల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ పథకం ఉద్దేశించింది. ఈ పథకం కింద ఆరేళ్ళలో రూ.64,180 కోట్లు ఖర్చు పెట్టాలని భావించారు. కానీ, బడ్జెట్‌లో అసలు కేటాయింపులే జరపలేదు. ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం ప్రాధాన్యతాంశమైనందున తక్షణమే ఈ పథకాన్ని అమలు చేయాల్సి వుంది.

ఆర్థిక పునరుద్ధరణ బాగా జరుగుతోందని ప్రభుత్వం చెబుతున్న దానికి విరుద్ధంగా అభివృద్ధి నిలిచిపోయిందని స్పష్టమైంది. ప్రతిష్టంభించే అవకాశం కూడా వుంది. ఆరు మాసాల్లో కీలక రంగం లోని ఆరు విభాగాలు తీవ్రంగా కుంచించుకుపోయాయి. కరోనా సెకండ్ వేవ్ ప్రారంభం కావడానికి ముందుగానే తయారీ రంగ ఉత్పత్తి ఏడు మాసాల దిగువ స్థాయికి పడిపోయింది. ఇప్పుడు కేసులు పెరుగుతుండడంతో రాత్రివేళల్లో కర్ఫ్యూలు, వారాంతపు లాక్‌డౌన్‌లు, కదలికలపై ఆంక్షలు వంటి చర్యలతో ఆర్థిక కార్యకలాపాలు మరింతగా దెబ్బతిననున్నాయి. పూర్తి స్థాయి లాక్‌డౌన్‌ను నివారిస్తున్నప్పటికీ, పెరుగుతున్న కేసులు, పరిమిత ఆంక్షలతో ఇప్పటికే మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో రిటైల్ వాణిజ్యం, రెస్టారెంట్లు, హోటళ్ళ వ్యాపారాలు దెబ్బతిన్నాయి. సేవా రంగంలో ఉద్యోగాలపై వేటు పడింది. వలస కార్మికులు సొంతవూళ్లకు వెళ్ళడం ఆరంభమైంది.

కరోనా మహమ్మారి వ్యాపించిన తొలినాళ్ళలో నిరాశా నిస్పృహల్లో వున్న ప్రజల అవసరాలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. అదనపు వ్యయంలో చూసినట్లైతే ప్రకటించిన ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీ జిడిపిలో 1.5 శాతంగా వుంది. అమెరికా, బ్రిటన్, ఇ.యు దేశాల్లో అయితే ప్రజలకు గణనీయ మొత్తాల్లో నగదు సబ్సిడీలు అందచేశారు. మోడీ ప్రభుత్వం చాలా తక్కువ మొత్తంలో నగదు అందచేసింది, చిన్న వ్యాపారాలకు మద్దతివ్వడానికి నిరాకరించింది. గతేడాది లాక్‌డౌన్ విధించిన సమయంలో పురుషులు, మహిళలు, పిల్లలతో సహా లక్షలాదిమంది ఆహారం, ఆశ్రయం లేకుండా జాతీయ రహదారులపై నడుచుకుంటూ రావడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని, అమానవీయ ధోరణిని ప్రతిబింబిస్తోంది.

ప్రస్తుత సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వం నిర్దిష్టంగా చర్యలు తీసుకోవాల్సి వుంది. ఇందుకుగాను తీసుకోవాల్సిన మొదటి చర్య ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల బియ్యం అందచేయడం, అందులో 10 కిలోలు ఉచితంగా ఇవ్వాలి. ఆహార భద్రతా చట్టం పరిధి లోకి వచ్చే 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా 5 కిలోల బియ్యం లేదా గోధుమలు, కిలో పప్పు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇది, గతేడాది నవంబరు వరకు మాత్రమే కొనసాగింది.

2021 మార్చి 1 నాటికి, దేశంలో పెద్ద మొత్తంలో 9.2 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల (మిల్లు పట్టించని ధాన్యంతో సహా) నిల్వలున్నాయి. వుండాల్సిన నిల్వల కన్నా ఇవి మూడు రెట్లు ఎక్కువ. వచ్చే ఆరు మాసాల పాటు ఒక్కో కుటుంబానికి నెలకు 10 కిలోలు చొప్పున ఉచిత కోటాను ప్రభుత్వం పెంచాలి.

ఆదాయ పన్ను పరిధికి వెలుపలగల కుటుంబాలన్నింటికీ రూ.7,500 నగదును చెల్లించాలని 2020 సెప్టెంబరులో అన్ని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. కానీ ప్రభుత్వం మహిళా జన్ ధన్ బ్యాంక్ ఖాతాదారులకు మాత్రమే మూడు నెలవారీ వాయిదాల్లో రూ.1500 చెల్లించింది. కరోనా మహమ్మారి ఇంకా కొనసాగుతున్న వాస్తవాన్ని దృష్టిలో వుంచుకుంటే ప్రభుత్వం అన్ని కుటుంబాలకు నగదు సబ్సిడీని అందచేయాల్సి వుంటుంది.

ఉపాధి సంక్షోభం కూడా పెరుగుతుండడంతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంఎన్‌ఆర్‌ఇజిఎ) ఏడాదిలో కనీసం 200 రోజులకు విస్తరించి, వేతనాలు పెంచాలి. అది జరిగేవరకు, రాష్ట్రాల్లో అమలు చేసిన పని దినాలకు చెల్లించే వేతనాలకు తగిన రీతిలో కేటాయింపులు వుండేలా చూడాలి. పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు కొంత ఉపశమనం కలిగించేలా పట్టణ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి.

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్‌ఎంఇ) 11 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ కరోనాతో బాగా దెబ్బ తిన్న, ప్రభావం పడిన రంగం ఇదే. ఇప్పటి వరకు, తీసుకున్న చర్యలేవీ సరిపోవు. రుణాల చెల్లింపులపై మారటోరియం పొడిగించడంతో పాటుగా, పెండింగ్ రుణాలపై వడ్డీని మాఫీ చేయడం, ముడి పదార్థాల కొనుగోలుకు సబ్సిడీ ఇవ్వడం వంటి ఇతర తోడ్పాటు చర్యలను ప్రభుత్వం తీసుకోవాలి.

వీటన్నింటికీ ఇప్పుడు బడ్జెట్‌లో కేటాయించిన దానికన్నా చాలా ఎక్కువగా ప్రభుత్వ వ్యయం అవసరమవుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆర్థిక లోటు పరిమితులకు కచ్చితంగా కట్టుబడి వుండరాదు. అలాగే ప్రభుత్వ వ్యయాన్ని పెంచేందుకు రుణాలపై ఆధారపడరాదు. ఇందుకు బదులుగా, కార్పొరేట్లపై, సుసంపన్నులపై పన్నులను మరింత పెంచాలి. సంపద పన్నును ప్రవేశ పెట్టాలి. అధిక ఆదాయం కోసం పెట్రోలియం ఉత్పత్తులపై అధిక పన్నులు విధించే హానికరమైన విధానాల స్థానంలో ఈ చర్యలు తీసుకోవాలి.

కేరళ ప్రభుత్వం రెండు కీలక రంగాల్లో చేసిన పనులన్నింటినీ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా లక్ష్యంగా చేసుకోవడం మంచిది. కేరళలో కోవిడ్ బారిన పడిన వారిలో 95 శాతం మందికి ప్రజారోగ్య వ్యవస్థలో ఉచిత చికిత్స లభించింది. కరోనా కల్లోల కాలంలో 88 లక్షల కుటుంబాలకు ఉచిత ఆహార కిట్‌లను ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అందచేసింది. ఈ కిట్‌లో పప్పు ధాన్యాలు, తృణ ధాన్యాలు, ఖాద్య తైలాలు, మసాలాలు అన్నీ వున్నాయి.

ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడంపై మోడీ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. ఆర్థిక సంక్షోభం నుండి ప్రజలను కాపాడేందుకు అవసరమైన ఆర్థిక విధాన చర్యలేవీ తీసుకోవడం లేదు. దానికి బదులుగా కార్పొరేట్ల, బడా బాబుల ప్రయోజనాలను పెంపొందించే నయా ఉదారవాద చర్యలను తీసుకోవడానికి ఈ సంక్షోభాన్ని ఉపయోగించుకుంటోంది. వ్యవసాయ చట్టాలు, కొత్త కార్మిక చట్టాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి చర్యలు, విషపూరితమైన మత రాజకీయాలు జమిలిగా నడుస్తున్నాయి. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ హానికరమైన కార్యాచరణను తక్షణమే విరమించాలి. కరోనా మహమ్మారిని ఎదుర్కొనడంపై, ప్రజా సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.



## రాబోయే బడా సినిమాలపై అప్పుడే మొదలైన రూమర్స్..!




ఇప్పుడు మళ్ళీ దేశ వ్యాప్తంగా పరిస్థితులు ఎలా మారుతున్నాయో తెలిసిందే. ఒక్కసారిగా కరోనా కేసులు మళ్ళీ పెరుగుతుండడంతో మళ్ళీ తీవ్ర ప్రభావం సినిమా మీదనే పడే దిశగా కనిపిస్తుంది. అయితే ఆ మధ్య కేసులు చాలా మేర తగ్గు ముఖం పట్టేసరికి మన టాలీవుడ్ లో కోకొల్లలుగా అనేక సినిమాలు విడుదల తేదీలు ప్రకటించేసాయి. అలా ఇప్పటి వరకు వచ్చిన వాటిలో "వకీల్ సాబ్" వరకు సినిమాలు థియేటర్స్ లోకి వచ్చేసాయి. కానీ ఇక్కడ నుంచి ఎలా ఉంటుందా అన్న ప్రశ్న మొదలయింది. జనం అయితే థియేటర్స్ వరకు వస్తున్నారు కానీ మున్ముందు పరిస్థితులు ఎలా ఉంటాయో అర్ధం కాని పరిస్థితి. దీనితో వచ్చే మే నుంచి ఉన్న బడా సినిమాలు వాయిదా పడడం ఖాయం అనే రూమర్స్ పాట ఇపుడు మొదలయ్యింది. అందులో భాగంగా మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న "ఆచార్య" అలాగే యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాధే శ్యామ్" సహా బన్నీ ''పుష్ప'' కూడా వాయిదా పడతాయని గాసిప్స్ మొదలయ్యాయి. అయితే వీటిపై ఎలాంటి అధికారిక క్లారిటీ లేదు.. సో అప్పటి వరకు అవి జస్ట్ రూమర్స్ మాత్రమే అనుకోవాలి. అలాగే ఈ కరోనా ప్రభావం కూడా తగ్గాలి సినిమా గత స్థితికి రాకూడదు అని కోరుకుందాం.

# ఆశ్చర్యపోయేలా నేనే ఏదో ఒకటి చేయాలి!:రష్మిక



నన్ను నేను ఆశ్చర్యపోయేలా చేయడాన్ని ఇష్టపడతాను. నేను నిజంగా ఇలా చేస్తున్నానా? అనిపించాలి. మిమ్మల్ని మీరు ఆశ్చర్యపర్చినప్పుడు అది చాలా అద్భుతంగా ఉంటుంది అని అన్నారు రష్మిక మందన. అభిమానులు నన్ను వేర్వేరు పాత్రలలో చూడాలి. అది అంత సులభం కాదు.. కానీ నేను ప్రయత్నిస్తున్నాను అని తెలిపారు. గీతా గోవిందం- డియర్ కామ్రేడ్ -మిషన్ మజ్ను- గుడ్ బాయ్ .. ఆడాళ్లు మీకు జోహార్లు.. పుష్ప.. ఇలా ఎంచుకున్నవన్నీ దేనికదే ప్రత్యేకం. విభిమన్నమైన పాత్రల్లో చేస్తున్నాను.. అని రష్మిక వెల్లడించారు. తెలుగు పరిశ్రమలో వరుస బ్లాక్ బస్టర్ లతో కేవలం అగ్ర హీరోల సరసన మాత్రమే నటిస్తున్న రష్మిక మందన అనూహ్యంగా బాలీవుడ్ లో అడుగు పెట్టేయడం అభిమానుల్ని ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవల టాప్ టక్కర్ మ్యూజిక్ వీడియోతో హిందీ వినోద సన్నివేశంలోకి ప్రవేశించిన తీరు ఆసక్తికరం. తొలి హిందీ చిత్రం మిషన్ మజ్ను చిత్రీకరణలో ఉండగానే.. రష్మిక తన రెండవ హిందీ చిత్రం గుడ్ బై కు సంతకం చేశారు. ప్రస్తుతం అమితాబ్ బచ్చన్ తో కలిసి కీలక పాత్రలో నటించేస్తున్నారు. బిగ్ బితో ఇంత తొందరగా అవకాశం వస్తుందని తాను ఊహించలేదని ఆయనతో పిన్న వయసులో నటించే అవకాశం తనకు దక్కిందని రష్మిక ఉబ్బితబ్బిబ్బయ్యారు. తాను ప్రతిసారీ కొత్తగా ప్రయత్నించినపుడు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో తెలుసుకోవాలనే ఆసక్తి ఎప్పుడూ ఉంటుందని అదే తనను వైవిధ్యం వైపు నడిపిస్తుందని రష్మిక చెప్పారు. నేను నటన రంగంలో ఒక అనుభవశూన్యురాలిని కాబట్టి విభిన్నమైన పనులు చేసినప్పుడు జనాల స్పందన ఎలా ఉంటుందో చూడాలన్న ఆసక్తిగా ఉంటుంది. నా కోసం నేను అదే కంటెంట్ ను రెండుసార్లు చూడలేను. అందుకే ప్రతిసారీ కొత్తగా ఉండాలని ప్రయత్నిస్తాను.. అని అన్నారు. కన్నడలో కిరిక్ పార్టీ తర్వాత తెలుగులో ఛలో చిత్రంలో నటించి తొలి ప్రయత్నమే బ్లాక్ బస్టర్ అందుకున్న రష్మిక ఆ తర్వాత గీతగోవిందం- సరిలేరు నీకెవ్వరు- భీష్మ చిత్రాలతో బ్లాక్ బస్టర్లు అందుకున్నారు. ప్రస్తుతం బన్ని సరసన పుష్పలో నటిస్తున్నారు. ఈలోగానే నేషనల్ క్రష్ గా పాపులారిటీ దక్కింది. ఇదే అదనుగా అటు హిందీ.. తమిళ చిత్రసీమలోనూ రష్మిక అడుగు పెట్టేయనుంది. తదుపరి శంకర్ - చరణ్ సినిమాలోనూ నాయికగా రష్మిక పేరు వినిపిస్తోంది. హిందీలోకి డబ్బింగులు వెళుతున్నాయి కాబట్టి వాటితోనే రష్మికకు అక్కడ బోలెడంత పాపులారిటీ వచ్చేసింది. ఆ క్రమంలోనే తాను హిందీలోనూ నటించేస్తోంది. %----%ప్రజలు ఇకపై జాతీయ సినిమా మాత్రమే కాకుండా మంచి కంటెంట్ ను చూసేందుకు అలవాటు పడుతున్నారు. నేను ఏ భాషలోనైనా మంచి పాత్రల్ని చేయాలనుకుంటున్నాను. దక్షిణాది ఉత్తరాది అనే అంతరాలు లేకుండా అన్నిచోట్లా నేను పరిచయం అయిపోవాలనుకున్నాను. అందుకే హిందీలోనూ నటిస్తున్నాను అని తెలిపారు రష్మిక. భాషా భేధంతో పని లేకుండా అన్ని భాషల ప్రజలు అన్ని రకాల సినిమాల్ని ఆస్వాధిస్తున్నారని తెలిపారు. ఇది కొత్త పరిణామమని కూడా అన్నారు.

# బాలీవుడ్ పై కబీర్ బేడీ సంచలన వ్యాఖ్యలు..!



చిత్ర పరిశ్రమలో నెపోటిజం పెరిగిపోయిందని తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో.. బాలీవుడ్ సీనియర్ నటుడు కబీర్ బేడీ తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేకెత్తిస్తున్నాయి. ఆయన రాసిన పుస్తకం ఐ మస్ట్ టెల్ ను లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ హాజరయ్యారు. బాలీవుడ్ నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు కబీర్ బేడీ. తనదైన నటనతో అద్భుతాలు చేశారు. అమెరికా లండన్ లో కూడా తనదైన ముద్రవేశారు. తన అనుభవ సారాన్ని పుస్తకరూపంలోకి తెచ్చిన కబీర్.. ఈ సందర్భంగా తనకు ఎదురైన చేదు అనుభవాలను గుర్తు చేసుకున్నారు. తాను నటుడిగా ఉన్నతికి చేరుకున్నప్పటికీ.. బాలీవుడ్ తనకు ఆ పాత్రలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఆ పాత్రల కోసం ఎదురు చూస్తూనే ఉండిపోయానని వాపోయారు. చివరకు తన టాలెంట్ దేశం బయటే చూపించాల్సి వచ్చిందని ఆవేదన చెందారు. తన విజయాలను జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లను ఈ పస్తకంలో వెల్లడించినట్టు చెప్పారు. వర్చువల్ గా జరిగిన ఈ ఆవిష్కరణలో సల్మాన్ మాట్లాడుతూ.. ఈ బుక్ లో నేటితరం నేర్చుకునే విషయాలు చాలా ఉంటాయని భావిస్తున్నట్టు చెప్పారు. కాగా.. కబీర్ బేడీ నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఆస్తుల విషయంలోనూ కుటుంబంలో కలతలు వచ్చాయి. మరి ఈ పుస్తకంలో ఎలాంటి అంశాలకు చోటిచ్చారో చూడాల్సి ఉంది.

# లైగర్ పనుల్లో బిజీగా స్టార్ డైరెక్టర్..!



టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ - రౌడీహీరో విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో 'లైగర్' అనే స్పోర్ట్స్ డ్రామా ఫిల్మ్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా సినిమాగా రూపొందుతున్న లైగర్ షూటింగ్ వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే ఇటీవలే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న లైగర్ సినిమాకు కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ వణుకు పుట్టించడంతో.. షూటింగ్ నిలిపేసి ముంబై నుండి హైదరాబాద్ కు షిఫ్ట్ అయింది బృందం. స్పోర్ట్స్ డ్రామా కావడంతో పూరీ జగన్నాథ్ లైగర్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. ఎందుకంటే చాలా ఫ్లాప్స్ తర్వాత ఇస్మార్ట్ శంకర్ లాంటి హిట్టు పడటంతో అదే సక్సెస్ లైగర్ తో కూడా కంటిన్యూ చేయాలనీ అనుకుంటున్నాడని టాక్. అయితే హైదరాబాద్ లో షెడ్యూల్ ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. కాబట్టి డైరెక్టర్ పూరీ టైం వృధా చేయకుండా లైగర్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించినట్లు టాక్. ప్రస్తుతం హైదరాబాద్ లోని తన ఆఫీస్ లో పూరీ పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు షూటింగ్ పూర్తైన వరకు ఎడిటింగ్ కూడా కంప్లీట్ చేయనున్నాడట. మరోవైపు డబ్బింగ్ పనులు షురూ చేసాడట. మళ్లీ షూటింగ్ మొదలయ్యే లోపల ఈ పనులన్నీ ఫినిష్ చేసి నెక్స్ట్ షెడ్యూల్ ప్లాన్ చేస్తాడట. ఈ సినిమాతో బాలీవుడ్ కుర్రభామ అనన్యపాండే టాలీవుడ్ ఇండస్ట్రీలో అరంగేట్రం చేయనుంది. ఈ సినిమాను భారీ బడ్జెట్ తో పూరీ జగన్నాథ్ కరణ్ జోహార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చూడాలి మరి లైగర్ ఎప్పుడు నెక్స్ట్ షెడ్యూల్ ప్రారంభం చేయనుందో!

# టీజర్ పై అంచనాలు పెంచేస్తున్న మేజర్..!




టాలీవుడ్ యువహీరో అడవి శేష్.. ప్రస్తుతం మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ 'మేజర్' సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో శేష్ టైటిల్ రోల్ మేజర్ ఉన్నికృష్ణన్ పాత్రలో కనిపించనున్నాడు. అయితే ద్విభాషాచిత్రంగా రూపొందుతున్న మేజర్ సినిమా తెలుగు హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ హీరోలు ఒక్కొక్కరుగా వేరే ఇండస్ట్రీలో మార్కెట్ సంపాదించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు శేష్ కూడా మేజర్ సినిమాతో అటు బాలీవుడ్ లో తనకంటూ మార్కెట్ క్రియేట్ చేసుకునే ఆలోచనలో ఉన్నాడు. ఇదివరకే ఇది కేవలం ద్విభాషాచిత్రం కాదు. మేజర్ అనేది నా దృష్టిలో పాన్ ఇండియా సినిమా అంటూ చెప్పుకొచ్చాడు శేష్. జులై 2న విడుదల కాబోతున్న ఈ మేజర్ సినిమా బయోపిక్ పై శేష్ అండ్ చిత్రయూనిట్ చాలా నమ్మకంగా ఉన్నారు. శేష్ ఈ సినిమాలో నటించడమే కాకుండా స్క్రిప్ట్ పనుల్లో కూడా భాగస్వామ్యం అయ్యాడు. ఇటీవలే మేజర్ సినిమా టీజర్ ఏప్రిల్ 12న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. మేజర్ నుండి ఇప్పటివరకు విడుదలైన అప్డేట్స్ అన్నికూడా సినిమా పై భారీ అంచనాలను క్రియేట్ చేసాయి. అయితే ఇటీవలే శోభిత ధూళిపాళ సాయిమంజ్రేకర్ ఫస్ట్ లను విడుదల చేసింది బృందం. ఇప్పుడు ఏకంగా టీజర్ రాబోతుండటంతో ఎలా ఉండబోతుందనే ఆసక్తి అందరిలో పెరిగింది. తాజా సమాచారం ప్రకారం.. మేజర్ సినిమా టీజర్ చాలా ఎమోషనల్ అండ్ హార్ట్ టచింగ్ గా ఉండబోతుందట. సినిమాను శశి కిరణ్ డైరెక్ట్ చేస్తున్నాడు. చూడాలి మరి ఏప్రిల్ 12న సాయంత్రం 4:05 గంటలకు ఎలా ఉండబోతుందో చూడాలి. టీజర్ పై అంచనాలు పెంచేస్తున్న మేజర్..!టాలీవుడ్ యువహీరో అడవి శేష్.. ప్రస్తుతం మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ 'మేజర్' సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాలో శేష్ టైటిల్ రోల్ మేజర్ ఉన్నికృష్ణన్ పాత్రలో కనిపించనున్నాడు. అయితే ద్విభాషాచిత్రంగా రూపొందుతున్న మేజర్ సినిమా తెలుగు హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ హీరోలు ఒక్కొక్కరుగా వేరే ఇండస్ట్రీలో మార్కెట్ సంపాదించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు శేష్ కూడా మేజర్ సినిమాతో అటు బాలీవుడ్ లో తనకంటూ మార్కెట్ క్రియేట్ చేసుకునే ఆలోచనలో ఉన్నాడు. ఇదివరకే ఇది కేవలం ద్విభాషాచిత్రం కాదు. మేజర్ అనేది నా దృష్టిలో పాన్ ఇండియా సినిమా అంటూ చెప్పుకొచ్చాడు శేష్. జులై 2న విడుదల కాబోతున్న ఈ మేజర్ సినిమా బయోపిక్ పై శేష్ అండ్ చిత్రయూనిట్ చాలా నమ్మకంగా ఉన్నారు. శేష్ ఈ సినిమాలో నటించడమే కాకుండా స్క్రిప్ట్ పనుల్లో కూడా భాగస్వామ్యం అయ్యాడు. ఇటీవలే మేజర్ సినిమా టీజర్ ఏప్రిల్ 12న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. మేజర్ నుండి ఇప్పటివరకు విడుదలైన అప్డేట్స్ అన్నికూడా సినిమా పై భారీ అంచనాలను క్రియేట్ చేసాయి.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989